మన

# క్రాంతి

KR TV

ఇది వాస్తవ పత్రిక...

## నేటి మాట

సముద్రం మీద వచ్చే అలల మాదిరిగా కాకుండా సముద్రమంత లోతుగా ఆలోచించు




-స్వామి వివేకానంద

సంపుటి: 02 సంచిక 55 | బుధవారం 11 ఫిబ్రవరి 2026 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 వెల: 3 రూ/-

# భారత్- అమెరికా ట్రేడ్ డీల్

## హడావుడిగా అమెరికాతో బంగ్లా ఒప్పందం




న్యూస్ డెస్క్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): భారత్ – అమెరికా మధ్య ట్రేడ్ డీల్ జరగడంతో ఆందోళన చెందిన బంగ్లాదేశ్.. ఆగమేఘాల మీద అమెరికాతో ట్రేడ్ డీల్ కుదుర్చుకుంది. అమెరికా – బంగ్లాదేశ్ మధ్య ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా ఇరు దేశాలు సోమవారం ఒక కీలకమైన 'పరస్పర వాణిజ్య ఒప్పందం' కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం.. అమెరికా మార్కెట్‌కు బంగ్లాదేశ్ చేసే ఎగుమతులపై సుంకం గతంలో ఉన్న 20 శాతం నుండి 19 శాతానికి తగ్గనుంది. గత ఏడాది ఆగస్టులో 20 శాతంగా ఉన్న పరస్పర టారిఫ్‌ను తాజా ఒప్పందంతో 19 శాతానికి తగ్గించారు. ఒకప్పుడు ఇది 37శాతంగా ఉండేది. అమెరికా నుంచి దిగుమతి చేసుకున్న పత్తి, కృత్రిమ నూలు ఉపయోగించి బంగ్లాదేశ్ తయారు చేసే దుస్తుల ఎగుమతులపై 0% టారిఫ్ విధించేలా వాషింగ్టన్ అంగీకరించింది.

ఈ ఒప్పందం ఇరు దేశాల మధ్య సంబంధాలను ఒక చారిత్రాత్మక స్థాయికి తీసుకెళ్తుందని బంగ్లాదేశ్ ప్రధాన సలహాదారు ముహమ్మద్ యూనస్ పేర్కొన్నారు. అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమీసన్ గ్రీర్, బంగ్లాదేశ్ వాణిజ్య సలహాదారు షేక్ బషీర్ ఉద్దీన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో బంగ్లాదేశ్ వాణిజ్య కార్యదర్శి మహబుబూర్ రెహమాన్, అమెరికా అసిస్టెంట్ వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ కూడా పాల్గొన్నారు.

## సీఎం వివాదాస్పద వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు సీరియస్




న్యూస్ డెస్క్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ గత కొద్ది రోజులుగా తన వ్యాఖ్యలతో వార్తల్లో నిలుస్తున్నారు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. కొద్ది రోజులుగా.. ముస్లిం సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని చేస్తున్న వ్యాఖ్యలు, సోషల్ మీడియా పోస్టులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఐ(ఎం) పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని అడ్వకేట్ నిజాం పాషా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని బెంచ్‌ను కోరారు.

### జగన్‌కు భద్రత పెంచండి..

కేంద్ర హోంశాఖకు వైసీపీ లేఖ




### నలుగురు కాంగ్రెస్ పార్టీ రెబెల్స్ పై సస్పెన్షన్ వేటు





### మా సహనాన్ని పిరికితనంగా భావించొద్దు: మహదేవప్ప మరణంపై బండి ఫైర్




### విశాఖ మెట్రోకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్




### హైదరాబాద్‌లో భూ ప్రకంపనల కలకలం




### తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారం.. రంగంలోకి ఈడీ




### నేటి నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు.. బడ్జెట్ అప్పుడే







# మున్సిపల్ ఎన్నికల్లో ప్రలోభాల పర్వం

## ఓటుకు రూ.30 వేలు, గెలిస్తే అర తులం బంగారం

- ఖరీదైన ఎన్నికలు.. ఓటుకు వేలల్లో ఖర్చు
- ఓఆర్ఆర్–ఆర్ఆర్ఆర్ ప్రాంతాల్లో కోట్ల దందా
- డబ్బుతో పాటు బంగారం హామీలు
- మద్యం, మాంసం విందులతో ఓటర్ల వేట
- గిఫ్ట్‌ల వరద.. టీవీల నుంచి ఫ్రిజ్‌ల వరకు
- ప్రలోభాల పర్వంపై ప్రజా ఆగ్రహం
- డబ్బుతో గెలిచినవారే అవినీతి భయాలు

మిగతాది 2 లో

న్యూస్ డెస్క్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్)

ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు .. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా చాలా ఖరీదుగా మారాయి అనేది అర్థం అవుతోంది. పార్టీలు, అభ్యర్థులు అని తేడా లేకుండా.. డబ్బు, మద్యం, మాంసం, బహుమతులు, బంగారం, వెండిని ఓటర్లకు పంచుతూ.. వారిని ప్రసన్నం చేసుకుంటున్నారు. ఖరీదైన మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో పోటీ చేస్తున్న అభ్యర్థులు.. ఎలాగైనా కౌన్సిలర్లుగా, కార్పొరేటర్లుగా గెలిచి.. ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్, మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నారు.

## శభాష్ 'హైడ్రా'..! రూ.700 కోట్ల విలువైన భూమి స్వాధీనం

- జంగమోనికుంట భూమిపై అక్రమ కబ్జా దందా
- ఫిర్యాదులతో కదిలిన హైడ్రా యంత్రాంగం
- కుంట భూమి స్వాధీనం –ఫెన్సింగ్ ఏర్పాటు
- కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు





## బీఆర్ఎస్ నేతల వద్ద ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ పరికరాలు

- మంత్రి పొంగులేటి సెన్సేషనల్ కామెంట్స్
- మున్సిపల్ ఫలితాల భయంతో బీఆర్ఎస్ ఫ్రస్ట్రేషన్
- ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు
- సంక్షేమం–అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం
- సీఎం రేస్ గుసగుసలు, జిల్లాల అంశంపై స్పష్టత




## మెజారిటీ మున్సిపాలిటీల్లో హంగ్ పక్కా..

### తెలంగాణ జాగృతి చీఫ్ కవిత కీలక వ్యాఖ్యలు





న్యూస్ డెస్క్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తెలంగాణలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో మెజారిటీ మున్సిపాలిటీల్లో హంగ్ పక్కా అని తెలంగాణ జాగృతి చీఫ్, మాజీ ఎమ్మెల్సీ కవిత జోస్యం చెప్పారు. ఇవాళ బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి ప్రధాన కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. నిన్న మొన్నటి వరకు ప్రచారంలో బూతు పురాణానికి ఎండ్ కార్డ్ పడి చెవులకు ప్రశాంతంగా ఉందన్నారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీలు అసలు సమస్యలను గాలికి వదిలి.. ప్రజలకు ఏం చేస్తామో చెప్పకుండా పరస్పర ఆరోపణలు చేసుకున్నాయని కామెంట్ చేశారు. ఈ ప్రచార సరళి చూశాక మున్సిపల్ ఎన్నికలు కూడా సర్పంచ్ ఎన్నికల లాగే పార్టీ గుర్తు లేకుండా జరిగితే బాగుండు అని అనిపించిందని అన్నారు. మహబూబ్ నగర్ ప్రచారానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ వచ్చారని.. కానీ అక్కడ గత రెండు మూడు రోజులుగా మంచినీరు రాని పరిస్థితి ఉందన్నారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు దారుణంగా ఉందని విమర్శించారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి చూస్తే చాలా బాధాకరంగా ఉందని కవిత ఆరోపించారు. ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్నా.. ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు వెళ్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖను చూస్తున్నా.. ఏనాడు బస్తీ దవాఖానాలపై రివ్యూ చేయలేదని అన్నారు.

## మీరే డిసైడ్ చేసుకోండి

### పెంగ్విన్ పబ్లిషర్ ప్రకటనపై రాహుల్ గాంధీ




న్యూస్ డెస్క్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఇండియన్ ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఎం.ఎం.నరవణె రాసిన 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' పుస్తకంపై జాతీయ రాజకీయాల్లో సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ పుస్తకం పబ్లిషర్ పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ చేసిన ప్రకటనపై లోక్?సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ రియాక్ట్ అయ్యారు. మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ.. ఈ పుస్తకం అమెజాన్‌లో లభిస్తోందన్నారు. నా పుస్తకం అందరికీ అందుబాటులో ఉందని కొనుగోలు చేయాలంటూ 2023లోనే నరవణే ట్వీట్ చేశారన్నారు. ఈ పుస్తకం విషయంలో పుస్తకం పబ్లిషర్ పెంగ్విన్ అయినా అబద్ధం చెప్పాలి, లేదంటే నరవణే అయినా అబద్ధం చెప్పి ఉండాలన్నారు. నేనైతే నరవణే ట్వీన్ ను నేను నమ్ముతున్నానన్నారు.

ఆర్మీ చీఫ్‌గా పని చేసిన నరవణె ఆయన తన పుస్తకంలో కొన్ని కీలక విషయాలు వెల్లడించారు. అవి కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీకి ఇబ్బందికరంగా ఉన్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో పెంగ్విన్ పబ్లిషర్ నిజం చెబుతోందా? లేకా నరవణె నిజం చెబుతున్నారా మీరే నిర్ణయించుకోండన్నారు. ఇద్దరిది నిజం అనడం సాధ్యం కాదన్నారు. కాగా నరవణె రాసిన పుస్తకంలోని అంశాలను ఇటీవల లోక్ సభలో రాహుల్ గాంధీ ప్రస్తావించారు.

# మా సహనాన్ని పిరికితనంగా భావించొద్దు మహదేవప్ప మరణంపై బండి ఫైర్

న్యూస్ డెస్క్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మక్తల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో 6వ వార్డు బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మృతిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహదేవప్పది బలవన్మరణం కాదని కాంగ్రెస్ చేసిన హత్య అని ఆరోపించారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ బెదిరింపులు, అరాచకాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ను రాళ్లతో కొట్టే పరిస్థితి రాబోతోందన్నారు. మా సహనాన్ని పిరికితంగా భావిస్తారా అని ఫైర్ అయ్యారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పై బీజేపీ యుద్ధం చేయబోతోందని చెప్పారు. బీఆర్ఎస్ అరాచకాలకు ఎదురొడ్డి పోరాడిన చరిత్ర బీజేపీకార్యకర్తలదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసే రోజులు వచ్చాయన్నారు. మహదేవప్ప మరణానికి కారణమైన కాంగ్రెస్ నేతలను వెటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మృతిపై నిస్పాక్ష దర్యాప్తు జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# శభాష్ 'హైడ్రా'..! రూ.700 కోట్ల విలువైన భూమి స్వాధీనం

న్యూస్ డెస్క్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): నగరంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై హైడ్రా ముప్పేట దాడి చేస్తూ కబ్జాదారులకు మూడు చెరువుల నీళ్లు తాగిస్తోంది. తాజాగా కొండాపూర్-మదీనాగూడ పరిధిలో కబ్జాకు గురైన సుమారు రూ.700 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయం నుంచి మదీనాగూడ వెళ్లే మార్గంలో ఉన్న జంగమోనికుంట అనే స్థానిక కుంట భూమిపై కబ్జాదారుల కన్ను పడింది. సుమారు 4 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ కుంటను అక్రమార్కులు మట్టితో పూడ్చివేసి ఏకంగా చదును చేశారు. అనంతరం అదే భూమిని ప్లాట్లుగా విభజించి విక్రయించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఫిర్యాదులతో కదిలిన యంత్రాంగం..

ఈ అక్రమ కబ్జాపై స్థానికుల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు. క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన అధికారులు, అది ప్రభుత్వ కుంట భూమి అని నిర్ధారించుకున్నారు. వెంటనే ఆపరేషన్ చేపట్టి, ఆక్రమణలను తొలగించి కుంట చుట్టూ రక్షణగా ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. అనంతరం కబ్జాదారులపై రెవెన్యూ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయగా క్రిమినల్ కేసులు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు.

# భారత్- అమెరికా ట్రేడ్ డీల్.. హడావుడిగా అమెరికాతో బంగ్లా ఒప్పందం

న్యూస్ డెస్క్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): భారత్ – అమెరికా మధ్య ట్రేడ్ డీల్ జరగడంతో ఆందోళన చెందిన బంగ్లాదేశ్.. ఆగమేఘాల మీద అమెరికాతో ట్రేడ్ డీల్ కుదుర్చుకుంది. అమెరికా – బంగ్లాదేశ్ మధ్య ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా ఇరు దేశాలు సోమవారం ఒక కీలకమైన 'పరస్పర వాణిజ్య ఒప్పందం' కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం.. అమెరికా మార్కెట్‌కు బంగ్లాదేశ్ చేసే ఎగుమతులపై సుంకం గతంలో ఉన్న 20 శాతం నుండి 19 శాతానికి తగ్గనుంది. గత ఏడాది ఆగస్టులో 20 శాతంగా ఉన్న పరస్పర టారిఫ్‌ను తాజా ఒప్పందంతో 19 శాతానికి తగ్గించారు. ఒకప్పుడు ఇది 37శాతంగా ఉండేది. అమెరికా నుంచి దిగుమతి చేసుకున్న పత్తి, కృత్రిమ నూలు ఉపయోగించి బంగ్లాదేశ్ తయారు చేసే దుస్తుల ఎగుమతులపై 0% టారిఫ్ విధించేలా వాషింగ్టన్ అంగీకరించింది.

ఈ ఒప్పందం ఇరు దేశాల మధ్య సంబంధాలను ఒక చారిత్రాత్మక స్థాయికి తీసుకెళుతుందని బంగ్లాదేశ్ ప్రధాన సలహాదారు ముహమ్మద్ యూనస్ పేర్కొన్నారు. అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమీసన్ గ్రీర్, బంగ్లాదేశ్ వాణిజ్య సలహాదారు షేక్ బషీర్ ఉద్దీన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో బంగ్లాదేశ్ వాణిజ్య కార్యదర్శి మహబుబార్ రెహమాన్, అమెరికా అసిస్టెంట్ వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేమీసన్ గ్రీర్ మాట్లాడుతూ.. ట్రంప్ నాయకత్వంలో అమెరికా కార్మికులు వ్యాపారాలకు ప్రయోజనం చేకూర్చేలా వాణిజ్య విధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. దక్షిణాసియాలో ఈ తరహా ఒప్పందం జరగడం ఇదే మొదటిసారి అని పేర్కొన్నారు.

టారిఫ్ తగ్గింపు తమ ఎగుమతిదారులకు అదనపు ప్రయోజనాన్ని చేకూరుస్తుందని బంగ్లాదేశ్ ముఖ్య సంప్రదింపుల అధికారి రెహమాన్ తెలిపారు. ముఖ్యంగా అమెరికా ముడిసరుకుతో తయారయ్యే వస్త్రాలపై సున్నా సుంకం ఉండటం తమ గార్మెంట్ రంగానికి పెద్ద ఊతం ఇస్తుందన్నారు. ఈ ఒప్పందానికి బంగ్లాదేశ్ సలహాదారుల మండలి ఇప్పటికే ఆమోదం తెలిపింది. ఇరు ప్రభుత్వాలు అధికారిక నోటిఫికేషన్లు జారీ చేసిన వెంటనే ఈ ఒప్పందం అమలులోకి రానుంది.

# బీఆర్ఎస్ నేతల వద్ద ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ పరికరాలు

న్యూస్ డెస్క్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టబోతున్నారని గ్రహించే ఆ ఫ్రస్ట్రేషన్‌లో మాజీ మంత్రి కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మిగతా ముఖ్యనేతలపై నోరుపారేసుకుంటున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిప్డారు. బీఆర్ఎస్ నేతలు ఫ్రస్ట్రేషన్‌తో మాట్లాడుతున్నారని వీరి సంస్కారాన్ని గమనించిన రాష్ట్ర ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఇవాళ ఖమ్మంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. సీఎంపై కేటీఆర్ అసభ్యకర వ్యాఖ్యలను ఖండిస్తున్నానన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సమయంలోనూ చాలెంజ్ లు చేసి, రెఫరెండమని మాట్లాడి జూబ్లీహిల్స్ లో భంగపడ్డారన్నారు. మున్సిపాలిటీల్లోనూ కాంగ్రెస్ గెలవబోతోందనే బీఆర్ఎస్ నేతలు సైలెంట్ అయ్యారన్నారు. 80 శాతానికి పైగా మున్సిపాలిటీలను గెలుస్తామన్నారు.

ఇప్పటికీ బీఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్ చేస్తోంది: ఫోన్ ట్యాపింగ్ పరికరాలు ఇంకా బీఆర్ఎస్ నేతల వద్ద ఉన్నట్లు అనిపిస్తోందని లేకుంటే నేను కాన్ఫరెన్స్ కాల్ లో ఏం మాట్లాడానో మీరు ఎలా చెప్పగలుగుతున్నారని ప్రశ్నించారు. ఇప్పటికీ బీఆర్ఎస్ నేతలు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందన్నారు. ఇంకా ఎన్ని పరికరాలు ఏయే మామిడితోటలు, ఫామ్ హౌస్‌లు, ఇళ్లలో ఉన్నాయో? ఫోన్ కాల్స్ ఇంకా ఎంత మంది వింటున్నారో ఎంక్వైరీ చేసి అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. పచ్చకామెర్లు వచ్చిన వారికి లోకమంతా పచ్చగా కనిపించినట్టు అధికారంలో ఉండగా బెదిరింపులకు పాల్పడిన వారికి మేము ఓట్లు అడుగుతుంటే బెదిరింపులకు పాల్పడినట్లు భావన కలుగుతోందని విమర్శించారు. సామాన్య ప్రజలకు హక్కు ఉన్నట్లుగానే ఉద్యోగులకు కూడా తమ ఓటును వినియోగించుకునే హక్కు ఉందన్నారు. అధికారులను ఓటు అడగడంలో తప్పేముందన్నారు.

సంక్షేమం, అభివృద్ధిపై ఫోకస్: తమ ప్రభుత్వం రెండేళ్లుగా పేదవాడికి అండదండగా నిలిచేలా సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించి చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దేశంలో ఎక్కడా లేని అద్భుతమైన పాలసీలు తీసుకువచ్చి విద్యా, వైద్యానికి ఈ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఖమ్మంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఇప్పటి వరకు నిరుద్యోగులకు 71 వేల ఉద్యోగులకు ఇచ్చామని, రైతులకు రుణమాఫీ, రైతుభరోసా ఇస్తూ రైతులను రాజును చేసే ప్రయత్నం చేస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా అన్ని రంగాలను అభివృద్ధి చేసేందుకు ఎక్కడ తగ్గకుండా పని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చెల్లాచెదురు చేస్తే తాము వచ్చి ఒక్కొక్కటి పరిష్కరించుకుంటూ వస్తున్నామన్నారు.

సీఎం రేస్‌పై.. నేను సీఎం రేస్‌లో లేనని అనేక సందర్భాల్లో చెప్పానని పార్టీలో నేను ఒక సామాన్య కార్యకర్తను మాత్రమేనన్నారు. తాను సీఎం రేస్ లో ఉన్నట్ల కొందరు వ్యాఖ్యలు చేయడంపై ఎవరి అభిమానం వారిదని అన్నారు. రాష్ట్రంలో కొత్త జిల్లాల పెంపు, తగ్గింపు లేదని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారన్నారు. అయితే గత ప్రభుత్వంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల ఏర్పాటుపై ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులపై కమిటీని ఏర్పాటు చేసి ఆ నివేదికను అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ చర్చకైనా కేసీఆర్ అసెంబ్లీకి రావాలన్నారు.

# విశాఖ మెట్రోకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

న్యూస్ డెస్క్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఏపీకి కేంద్రప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. విశాఖపట్నంలో మెట్రో రైలు ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం ఢిల్లీ పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. కేంద్రమంత్రులతో భేటీ నేపథ్యంలో.. కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో మెట్రో రైలు ప్రాజెక్టుల నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే ప్రతిపాదనలు పంపగా.. వాటిని పరిశీలించిన కేంద్రం విశాఖ మెట్రోకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. త్వరలోనే ప్రాజెక్టుకు నిధులు, ఆపై పనులు ప్రారంభమైతే.. విశాఖపట్నం మెట్రోపాలిటన్ నగరాల జాబితాలోకి చేరుతుంది. విశాఖపట్నం ఏపీ ఐటీ కారిడార్ గా అభివృద్ధి చెందుతున్న వేళ.. కేంద్రం మెట్రో ప్రాజెక్టుకు ఆమోదం తెలపడంతో విశాఖవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# హైదరాబాద్‌లో భూ ప్రకంపనల కలకలం

న్యూస్ డెస్క్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మహానగరం హైదరాబాద్ లోని గాజులరామారంలో మంగళవారం ఉదయం ఊహించని పరిణామం ఎదురైంది. భాగ్యనగర శివారు ప్రాంతంలో ఉదయం ఒక్కసారిగా భూమి కంపించడం తో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ముఖ్యంగా గాజులరామారం డివిజన్ పరిధిలోని మెట్‌కాన్ కాలనీ (మెట్‌ఖాన్‌గూడ) ప్రాంతంలో ఉదయం 10:10 గంటల సమయంలో భారీ శబ్దం తో కూడిన ప్రకంపనలు వచ్చాయని స్థానికులు చెబుతున్నారు. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించడంతో ఇళ్లలోని వస్తువులు కదిలిపోయాయని, దీంతో ఆందోళనకు గురైన గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్‌ల నివాసితులు ప్రాణ భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు.

ఈ ఘటనతో అప్రమత్తమైన స్థానిక విద్యా సంస్థలు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నాయి. ఇదిలా ఉంటే ఈ ప్రకంపణలకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఆ వీడియలో భూమి కంపించడం స్పష్టంగా కనిపించింది. కాగా ఆ వీడియోలోని భారీ శబ్దం భూకంపం వల్ల వచ్చిందా, సమీపంలోని క్వారీలు, ఇతర ప్రాంతాల్లో జరిగిన పేలుళ్ల వల్ల వచ్చిందా అనే అంశంపై స్పష్టత లేకపోవడంతో జనం గందరగోళానికి గురవుతున్నారు. ప్రస్తుతం రెవెన్యూ అధికారులు, నిపుణులు ఘటనా స్థలానికి చేరుకుని దీనికి గల కారణాలపై అధ్యయనం చేస్తున్నారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం.

# తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారం.. రంగంలోకి ఈడీ

న్యూస్ డెస్క్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. తాజాగా ఇందులోకి ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ఎంటరయింది. కేసులో భారీ ఆర్థిక అక్రమాలు, మనీలాండరింగ్ జరిగినట్లు సిట్ విచారణలో తేలడంతో్రామీూా చట్టం కింద కేసు నమోదు చేసింది. వందల కోట్ల రూపాయలు చేతులు మారడంపై ఈడీ విచారణ జరిపి నిజా నిజాలను బయటకు లాగనుంది. మనీ ట్రయల్ పై కూడా ఈడీ అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం. 2019 నుంచి 2024 వరకూ టీటీడీకి సుమారు 68 లక్షల కిలోల కల్తీ నెయ్యిని సరఫరా చేసినట్లు సీబీఐ ఆధ్వర్యంలో సిట్ జరిపిన విచారణలో తేలింది. ఈ నెయ్యి విలువ సుమారు రూ.235 కోట్లు ఉన్నట్లు అంచనా. నెయ్యి కల్తీ వ్యవహారంలో సిట్ విచారణ పూర్తి చేసి 36 మందిని ఛార్జిషీటులో నిందితులుగా చేర్చింది. వీరిలో 12 మంది టీటీడీ ఉద్యోగులు ఉన్నట్లు గుర్తించింది. ఈ క్రమంలో ఆర్థిక అక్రమాలు, నిధుల మళ్లింపుపై ఈడీ విచారణ చేపట్టనుంది. ఈ క్రమంలో త్వరలోనే కల్తీ నెయ్యి వ్యవహారంలో నిందితులుగా ఉన్నవారికి ఈడీ నోటీసులు జారీ చేసి, విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈడీ విచారణతోనైనా ఈ కేసు ఓ కొలిక్కి వస్తుందని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# నేటి నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు.. బడ్జెట్ అప్పుడే




న్యూస్ డెస్క్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఏపీ అసెంబ్లీ సమావేశాలు నేడు ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నాయి. ఉదయం 10.30 గంటలకు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ నజీర్ ప్రసంగించనున్నారు. దాదాపు గంటసేపు గవర్నర్ ప్రసంగం జరగనున్నట్లు సమాచారం. గవర్నర్ ప్రసంగం పూర్తయ్యాక బీఏసీ సమావేశం నిర్వహించి అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై చర్చిస్తారు. 20 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు జరగనుండగా.. ఈనెల 14వ తేదీన 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర బడ్జెట్ ను మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. కాగా.. స్పీకర్ అయ్యన్నపాత్రుడు మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటలకు సీఎస్ విజయానంద్, వివిధశాఖల అధికారులతో సమావేశమై అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, సభ్యులు అడిగే ప్రశ్నలు, వాటికి సమాధానాలపై సమీక్షించనున్నారు. సాయంత్రం 4.30 గంటలకు డీజీపీతో పాటు ఉన్నత అధికారులతో కూడా సమావేశమై అసెంబ్లీ సమావేశాలకు కల్పించే భద్రతా ఏర్పాట్లపై సమీక్షించనున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ప్రలోభాల పర్వం

## ఓటుకు రూ.30 వేలు, గెలిస్తే అర తులం బంగారం

మొదటి పేజీ తరువాయి



మరీ ముఖ్యంగా హైదరాబాద్ నగర శివార్లలో ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) పరిధిలో ఉన్న మున్సిపాలిటీల్లో ఓట్లను రాబట్టుకునేందుకు అభ్యర్థులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఓటుకు రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఓఆర్ఆర్, రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ బిజినెస్ జోరుగా జరిగే పరిధిలో కౌన్సిలర్ పదవి కోసం అభ్యర్థులు కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారు. అది చూసి ఓటర్లే కాకుండా యావత్ రాష్ట్ర ప్రజలు కూడా ఆశ్చర్యంలో మునిగిపోతున్నారు.

ఈసారి ఎన్నికల్లో ప్రలోభాలు డబ్బు, మద్యంతోపాటు.. రకరకాల హామీలు గుప్పిస్తున్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో పోటీ చేస్తున్న ఓ అభ్యర్థి ఇచ్చిన హామీ ఇప్పుడు తెలంగాణ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ ఎన్నికల్లో తాను విజయం సాధిస్తే.. ఓటర్లకు అర తులం బంగారం ఉచితంగా ఇస్తానని బహిరంగంగానే ప్రకటించినట్లు సమాచారం. ఇక మరికొన్ని చోట్ల ఒక్కో ఓటుకు రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు డబ్బులు పంపిణీ చేస్తున్నారు.

వీటితో పాటు చికెన్, మటన్ విందులు, మద్యం పంపిణీతో ఓటర్లను తమకు ఓట్లు వేసేలా పురమాయించేందుకు అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇవే కాకుండా ఇంట్లో అవసరమయ్యే వస్తువులను కూడా గిఫ్ట్‌ల రూపంలో అందిస్తున్నారు. టీవీలు, వాషింగ్ మెషీన్లు, ఫ్రిజ్‌లు, రైస్ కుక్కర్లు, ప్రెజర్ కుక్కర్లు, మిక్సీలు, గ్రైండర్లను ఓటర్లకు ఇచ్చి వారిని తమకే ఓటు వేసేలా గాలం వేస్తున్నారు.

అయితే ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలు లేకుండా ఓటర్లు స్వేచ్ఛగా ఓట్లు వేసేలా.. ఈ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెబుతున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో మాత్రం అవేమీ లేకుండా దర్జాగా ప్రలోభాల పర్వం కొనసాగుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలా ఎన్నికల్లో డబ్బులు వెదజల్లి గెలిచిన అభ్యర్థులు.. పదవిలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు చేయకుండా ప్రభుత్వ సొమ్మును కొల్లగొడతారనే భయాలను విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు.

# జగన్‌కు భద్రత పెంచండి.. కేంద్ర హోంశాఖకు వైసీపీ లేఖ

న్యూస్ డెస్క్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ భద్రతపై వైసీపీ కార్యాలయం ఆందోళన వ్యక్తం చేస్తూ.. కేంద్రహోంశాఖకు లేఖ రాసింది. ఇటీవల జగన్ పర్యటనల్లో పోలీసులు లాస్ట్ మినిట్ లో వారి ఇష్టానుసారం ప్లాన్ చేస్తున్నారని, దీనివెనుక ఏదో కుట్ర ఉన్నట్లు తమకు అనుమానంగా ఉందని పేర్కొంది. దీనిని దృష్టిలో ఉంచుకుని జగన్ కు జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత ఇవ్వాలని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ తలశిల రఘురాం కోరారు.

ఫిబ్రవరి 6వ తేదీన తాడేపల్లి నుంచి ఇబ్రహీంపట్నంకు వైఎస్ జగన్ వెళ్తున్న క్రమంలో తీవ్రస్థాయిలో భద్రతా లోపాలు కనిపించాయని పేర్కొన్నారు. 22 కిలోమీటర్ల దూరంలో ఉన్న రూటును కాదని, 47 కిలోమీటర్ల దూరమున్న మార్గాన్ని పోలీసులు సూచించడం పలు అనుమానాలకు తావిచ్చిందన్నారు. జగన్ సెక్యూరిటీకి, పార్టీ ప్రతినిధులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా సడన్ గా రూట్ మ్యాప్ మార్చడంపై ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు వీవీఐపీ ప్రాణాలకు ముప్పు తెచ్చిపెడతాయన్నారు. గతంలోనూ పలుమార్లు జగన్ పర్యటనలో భద్రతా లోపాలు జరిగాయని తలశిల లేఖలో పేర్కొన్నారు.

# సీఎం వివాదాస్పద వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు సీరియస్

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి హోదాలో ఉన్న హిమంత బిశ్వ శర్మ.. ఒక వర్గానికి వ్యతిరేకంగా ద్వేషపూరిత ప్రసంగాలుచేస్తున్నారని అడ్వకేట్ నిజాం పాషా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఇటీవల అస్సాం బీజేపీ అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసిన ఒక వివాదాస్పద వీడియోను ఆయన ప్రస్తావించారు. అందులో ముఖ్యమంత్రి తుపాకీతో ఒక నిర్దిష్ట వర్గానికి చెందిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరుపుతున్నట్లుగా చిత్రీకరించారని, ఇది 'పాయింట్ బ్లాంక్ షాట్' అనే శీర్షికతో వైరల్ అయిందని తెలిపారు. దీనిపై ఫిర్యాదు చేసినా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం లేదని ఆయన ఆరోపించారు.

ఈ అంశాన్ని విన్న సీజేఐ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. "ఎన్నికలు వస్తున్నాయంటే చాలు, రాజకీయ పోరాటంలో కొంత భాగం సుప్రీంకోర్టులో కూడా జరుగుతోంది. అదే అసలు సమస్య" అని ఆయన అభిప్రాయపడ్డారు. రాజకీయ ప్రసంగాలు, ఎన్నికల వ్యూహాలను కోర్టు విచారణల ద్వారా ఎదుర్కోవాలని చూడటంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. అయితే, ఈ విషయాన్ని తాము పరిశీలిస్తామని, తదుపరి విచారణ తేదీని నిర్ణయిస్తామని కోర్టు పేర్కొంది. కాగా ఆ వీడియో వ్యవహారం ఇప్పటికే అస్సాంలో పెద్ద ఎత్తున రాజకీయ దుమారాన్ని రేపింది. ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు గౌరవ్ గొగోయ్ ఇది 'నరమేధానికి ప్రేరేపించడమే' అని విమర్శించగా, బీజేపీ మాత్రం ఇది అక్రమ చొరబాటుదారులను ఉద్దేశించి చేసిన వీడియో అని సమర్థించుకుంది. కాగా, తీవ్ర వ్యతిరేకత రావడంతో ఆ వీడియోను సోషల్ మీడియా నుంచి తొలగించారు.

# మెజారిటీ మున్సిపాలిటీల్లో హంగ్ పక్కా.. తెలంగాణ జాగృతి చీఫ్ కవిత కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

అన్నింటికన్నా మేజర్ ఇష్యూ డ్రైనేజీ నిర్వహణ. పట్టణాల్లో చెత్త కుప్పలుకుప్పలుగా పేరుకుపోయి ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా సవ్యంగా హరీశ్‌రావు పనులు..

ఇక రాష్ట్రంలో రిటైర్డ్ ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని కవిత ఆరోపించారు. కరీంనగర్‌లో ఓ రిటైర్డ్ ఉద్యోగి తన ఇంటి గేటుకు తనకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాలేదని ఫ్లెక్సీ వేసి నిరసన తెలిపారని గుర్తు చేశారు. ఇప్పటికైనా బుద్ధిజీవులు ఆలోచించి సరైన వారికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు ఉంటే.. ఒకే ఒక్క మున్సిపాలిటీకి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిధులు మంజూరయ్యాయని అన్నారు. అది కూడా సీఎంతో గుంటనక్కకు ఉన్న సంబంధంతో సిద్దిపేటకు మాత్రమే నిధులు మంజూరు కావడం విశేషం అంటూ సెటైర్లు వేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా.. హరీశ్ రావుకు పనులు అవుతున్నాయని కామెంట్ చేశారు.

బడ్జెట్‌లో నిధులు కేటాయించాల్సిందే..

ఫిబ్రవరి 26న రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయని కవిత తెలిపారు. ఈ బడ్జెట్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకునే అవకాశం ఉన్న చివరి బడ్జెట్ అంటూ కామెంట్ చేశారు. ఆ తర్వాత బడ్జెట్‌లపై ఎన్నికల ఒత్తిడి ఉంటుందని అన్నారు. తెలంగాణలో భూములు అమ్మడం ద్వారా రూ.7 వేల కోట్లు సంపాదించుకున్నారని, సంపద సృష్టించడంలో మాత్రం శ్రద్ధ చూపడం లేదన్నారు. దీంతో రెవెన్యూ లోటు మైనస్ రూ. 9 వేల కోట్లకు వెళ్లిందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పిన విధంగా బడ్జెట్‌లో బీసీలకు సంవత్సరానికి రూ. 20 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా పెన్షన్లు పెంచుతూ రూ. 35 వేల కోట్లు బడ్జెట్‌లో పెట్టాలన్నారు. పట్టణ ప్రాంత పేద ప్రజలకు 8 లక్షల ఇళ్లకు గాను రూ. 25 వేల కోట్లు కేటాయించాలని కోరారు. ఆటో డ్రైవర్లకు రూ. 12 వేల ఆర్థిక సాయం అంశాన్ని బడ్జెట్‌లో పెట్టాలన్నారు. కవులు, కళాకారులకు కేంద్రం ఇచ్చే సాయానికి అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్‌లోనూ నిధులు కేటాయించాలని పేర్కొన్నారు.

సీఎం పచ్చి అబద్ధాలు..

రాష్ట్రంలో రైతులందరికీ రుణమాఫీ అయిందని సీఎం రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నారని కవిత మండిపడ్డారు. సీఎం సొంత జిల్లా మహబూబ్ నగర్‌కు రమ్మన్నా తాము వస్తామని, లేకపోతే నిజామాబాద్‌కు రమ్మన్నా ఓకే అని ఛాలెంజ్ విసిరారు. రుణమాఫీ కాని రైతులను తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో సెక్రటేరియట్‌కు తీసుకొస్తామని కవిత స్పష్టం చేశారు.

# నలుగురు కాంగ్రెస్ పార్టీ రెబెల్స్ పై సస్పెన్షన్ వేటు

న్యూస్ డెస్క్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): : కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి క్రమశిక్షణ చర్యలు చేపట్టారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా నలుగురు కాంగ్రెస్ పార్టీ రెబెల్స్ పై సస్పెన్షన్ వేటు వేశారు. అందులో కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ సీటు ఆశించి లభించకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా 2 వ వార్డు నుంచి రెబెల్ గా స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్న రంజిత్ కుమార్, 21 వ వార్డు నుంచి ద్వారా పోగు వెంకటేష్, నందిమల్ల బాలస్వామి, 23 వ వార్డు నందిమల్ల భువనేశ్వరీ-శ్యామ్ ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్ణయంకు విరుద్ధం వ్యవహరిస్తున్న నలుగురికి ఎందుకు చర్యలు తీసుకోకూడదు సంజాయిషీ కోరుతూ 24 గంటల గడువు ఇస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఇందుకు స్పందించని కారణంగా వారి పై వేటు వేసామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి పేర్కొన్నారు.

# మీరే డిసైడ్ చేసుకోండి.. పెంగ్విన్ పబ్లిషర్ ప్రకటనపై రాహుల్ గాంధీ

మొదటి పేజీ తరువాయి

. అనంతరం పార్లమెంట్ కు ఆ పుస్తకాన్ని తీసుకువచ్చి ప్రదర్శించారు. అయితే ఈ పుస్తకం ఇంకా పబ్లిష్ కాలేదని అటువంటిది అనధికారిక పుస్తకంలోని అంశాలను సభ లోపల ఎలా ప్రస్తావిస్తారంటూ రాహుల్ గాంధీపై అధికార పక్షం ఎదురుదాడి చేస్తోంది. ఈ క్రమంలో ఈ పుస్తకం పీడీఎఫ్ కాపీలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో నరవణె పుస్తకం ఒక్క కాపీ కూడా ఇంకా పబ్లిష్ కాలేదని, అనధికారిక కాపీలు మాత్రమే ప్రచారంలో ఉన్నాయని ఈ బుక్ పబ్లిషర్ పెంగ్విన్ స్పష్టం చేసింది. అలాగే ఈ పుస్తకంపై కాపీరైట్ హక్కులు తమకే ఉన్నాయని వీటిని ఉల్లఘించినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చేసిన హెచ్చరించింది. పెంగ్విన్ హెచ్చరికల నేపథ్యంలో రాహుల్ గాంధీపై ఎలాంటి చర్యలు ఉండబోతున్నాయనేది ఆసక్తిగా మారింది.

## శివరాత్రి పూజలకు సిద్ధం అవుతున్న శివయ్య ఆలయం.!!



నారాయణరావుపేట, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మండల పరిధి లో స్వయంభూ గా వెలిసిన శ్రీ బుగ్గరాజరాజేశ్వర స్వామి ఆలయం శివరాత్రి పండుగ పురస్కరించుకొని అంగార వైభవంగా ముస్తాబవుతోంది. ప్రతి సోమ, శని వారాలలో ఈ ఆలయానికి ఎంతో మంది భక్తులు వచ్చి మొక్కలు తీర్చుకుంటారు. జిల్లాల వ్యాప్తంగా ఈ ఆలయానికి భక్తులు వచ్చి మొక్కలు తీర్చుకుంటారు. ఆలయ అర్చకులు మాట్లాడుతూ ప్రతి సోమవారం రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తాము, ప్రతి శివరాత్రి కి వేలాది భక్తుల మధ్య అంగరంగా వైభవంగా జాతర కొనసాగుతుంది అని అన్నారు.!!

## సీయోను ప్రార్థన మందిరం నందు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో క్రిస్మస్ ప్రేమ విందు కమిటీ సభ్యులు

కుత్బుల్లాపూర్ 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): గాజుల రామవరం 125 డివిజన్లో సీయోను ప్రార్థన మందిరము నందు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో నిర్వహించబడిన క్రిస్మస్ ప్రేమ విందు ఘనముగా జరిపించబడింది ఈ యొక్క కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఽ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ కోఆర్డినేటర్ కల్లోజి రవికుమార్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పాస్టర్స్. ఇంచార్జ్ గోడి శేఖర్, గెస్ట్ స్పీకర్ రెవరెండ్ బెంజిమెన్ పాలాది, వాక్య సందేశం అందించారు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ కల్లోజి రవికుమార్, మాట్లాడుతూ మన ప్రభుత్వము అన్ని కులాలు, మతాలకు ప్రాంతాలు అతీతంగా ఏటువంటి విభేదం లేకుండా అద్భుతమైన మంచి పరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ .దీపక్ జాన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కోలన్ హనుమంత రెడ్డి,మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్, నర్సారెడ్డి,భూపతి రెడ్డి, సహకారంతో మన గవర్నమెంట్ నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకాలు దళారుల ప్రమేయం లేకుండా నేరుగా మీకు చెందే విధంగా చేస్తామని వారికి వివరించడం జరిగినది మొట్టమొదటిసారిగా క్రైస్తవ ప్రార్థన మందిరాలకు వైట్ వాషింగ్ కొరకు లైటింగ్ కొరకు 30 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కాన్స్టెన్సీ రివైవల్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్. గోడి శేఖర్, జనరల్ సెక్రెటరీ బిషప్ఎం ఎస్ పీటర్, ట్రెజరర్ పాస్టర్ దయనిధి పాల్గొన్నారు. 125డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బ్రదర్ ఎం మనోహర్, జనరల్ సెక్రెటరీ రెవరెండ్ జి రాజశేఖర్, ట్రెజరర్ రెవరెండ్ ఎస్ సువర్ణరావు, వైస్ ప్రెసిడెంట్ బ్రదర్ బి ప్రేమ్ దాస్, జాయింట్ సెక్రెటరీ ఎలీషా, ఎగ్జిక్యూటివ్ మెంబర్ బ్రదర్ ఆర్ శంకర్, రెవరెండ్ వి అబ్రహం పాల్, కోర్ కమిటీ సభ్యులు సభ్యులందరూ 125 గాజుల రామరం డివిజన్ దైవజనులు అన్ని సంఘాలు పాల్గొన్నారు ఆల్ డివిజన్స్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జనరల్ సెక్రెటరీ పాస్టర్లు క్రిస్టియన్ లీడర్స్ క్రిస్టియన్ సభ్యులు అలాగే కాంగ్రెస్ పార్టీ అన్ని డివిజన్లో ప్రెసిడెంట్లు సీనియర్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ఆలేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపల మార్కెట్ వ్యాపారుల సమస్యలను తెలుసుకున్న కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ప్రగతి నగర్ డివిజన్ నుండి కూకట్పల్లి వెళ్లే ప్రధాన రహదారి మార్గంలోని చెరువు గట్టు ప్రాంతంలో జీవనోపాధి కోసం చిన్న వ్యాపారులను ఇటీవల హైడ్రా అధికారులు ఖాళీ చేయించి ప్రత్యామ్నాయ స్థలాన్ని చూపించారు. అయితే ఆ స్థలంపై కొంతమంది వివాదం సృష్టించడంతో వ్యాపారులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి, సంబంధిత రెవిన్యూ, మునిసిపల్ అధికారులతో మాట్లాడి, అవసరమైతే జిల్లా కలెక్టర్, ఆర్డిఓ తో కూడా చర్చిస్తామని తెలిపారు. పేద కుటుంబాలకు ఇదే ఏకైక ఉపాధి మార్గమని, అదే సమయంలో రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు కూడా అవసరమేనని పేర్కొంటూ, రెండు అంశాలను సమతుల్యంగా పరిగణనలోకి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అభిప్రాయాన్ని వెల్లడించారు. ప్రత్యామ్నాయంగా చూపించిన స్థలం పూర్తిగా ప్రభుత్వ స్థలమని, అక్కడి లిటిగేషన్లు తొలగించి రెండు మూడు రోజుల్లో పేద వ్యాపారులకు శాశ్వతంగా దుకాణాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేటి శ్రీనివాస్, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### మున్సిపల్ ఎన్నికల నిర్వహిణకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు

### జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్



మహబూబాబాద్ 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో జరుగుతున్న ఎన్నికల సందర్భంగా ప్రజలు స్వేచ్ఛాయుతంగా, ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీస్ శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ తెలిపారు. ఎన్నికల విధుల్లో సుమారు 750 మంది పోలీస్ అధికారులు, సిబ్బందిని నియమించి భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసినట్లు ఆయన వెల్లడించారు. మహబూబాబాద్ డిగ్రీ కళాశాలలో ఎన్నికల విధులకు హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ నియమావళికి లోబడి ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ రోజు మాత్రమే కాకుండా, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్స్కు చేరేవరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది తమకు కేటాయించిన కేంద్రాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలి వెళ్లరాదని, రూట్ మొబైల్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ప్రతి పోలీస్ అధికారి తన స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రశాంతతకు భంగం కలిగించే చిన్న సంఘటన జరిగినా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తదితర వస్తువులు తీసుకువెళ్లడం పూర్తిగా నిషేధమని, పోలింగ్ బూత్లలో సెల్ఫీలు దిగడంపై కఠిన నిషేధం అమల్లో ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల 100, 200 మీటర్ల పరిధిలో అనధికార వ్యక్తులు ఉండరాదని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు జరుగుతున్న అన్ని మున్సిపాలిటీల పరిధిలో బి .యన్. ఎస్ సెక్షన్ 163 (పాత సెక్షన్ 144) అమల్లో ఉంటుందని, ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ సూచించారు. మొబైల్ రూట్ టీమ్లు ఎలాంటి సంఘటన జరిగినా తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించేలా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు విజయవంతం చేసేందుకు ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్ కోరారు.

## 10 సంవత్సరాలలో ఆల్విన్ కాలనీ నీ చాలా అభివృద్ధి చేశాను. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



ఆల్విన్ కాలనీ, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆశీర్వాదతో 450 కోట్ల రూపాయలతో ఆల్విన్ కాలనీ డివిజన్ ని సుందరంగా తీర్చిదిద్దానని ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తెలియజేశారు. కార్పొరేటర్ గా పదవీకాలం ముగుస్తుండడంతో డివిజన్ కు చెందిన పలువురు నాయకులు కాలనీవాసులు పెద్ద ఎత్తున కార్పోరేటర్ కార్యాలయానికి చేరుకొని ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి మూడోసారి కూడా కార్పొరేటర్ గా విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహాయ సహకారాలతో ఆయన ఆశీర్వాదంతో ఆల్విన్ కాలనీ డివిజన్ ని ఎన్నో విధాలుగా అభివృద్ధి చేశానని రోడ్లు. డ్రైనేజీ. పారిశుధ్యం. మంచినీరు. వంటి మౌలిక సదుపాయాలు అందించామని చిన్నచిన్న వర్షాలకి ముంపుకు గురై ఎల్లమ్మబండ ధరణి నగర్ వంటి కాలనీలకు వరదనీరు రాకుండా పరికిచెరువు నాలకు రిటైనింగ్ వాళ్ళు నిర్మించి శాశ్వత పరిష్కారం చూపమని తెలిపారు గ్రేవీ యాడ్లు. వీధి దీపాలు చెరువుల సంరక్షణ రోడ్డు విస్తరణ వంటి అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. అంతేకాకుండా పార్టీలతో సంబంధం లేకుండా డివిజన్లో చనిపోయిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందించానని తెలిపారు నన్ను రెండుసార్లు కార్పొరేటర్ గా దీవించడం మీ అందరికీ పేరు వీరున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలుపుతూ ఎల్లప్పుడు మీ సేవలోనే ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కాలనీల అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## స్టేషన్ ఘనపూర్ డీఆర్సీని పరిశీలించిన సీపీ,అదనపు కలెక్టర్





ఘనపూర్ స్టేషన్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ సెంటర్ (డీఆర్సీ)ను వరంగల్ పోలీస్ కమిషనర్తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సంయుక్తంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ పార్టీల బయలుదేరడం,తిరిగి స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు,కౌంటర్లు,సామగ్రి పంపిణీ, రిసెప్షన్ డెస్కులు, భద్రతా చర్యలు,ట్రాఫిక్ నియంత్రణ,సీసీటీవీ పర్యవేక్షణ,త్రాగునీరు వంటి అంశాలను వారు సమగ్రంగా సమీక్షించారు.ఎన్నికల ప్రక్రియ సజావుగా,పారదర్శకంగా మరియు భద్రతా ప్రమాణాల మేరకు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ,డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ సెంటర్లు ఎన్నికల నిర్వహణలో కీలకమైనవని,పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు సమయపాలనతో నిర్వహించాలని ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ వెంకన్న,మున్సిపల్ కమిషనర్ రాధాకిషన్,తహసీల్దార్ వెంకటేశ్వర్లు,సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## భక్తి, సంప్రదాయాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి - ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద





కుత్బుల్లాపూర్ 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): బి.ఆర్.ఎస్.ఎల్.పీ విప్, ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద గాజులారామారం 125వ డివిజన్లోని బల్లయ్య నగర్లో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి 22వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులతో కలసి ఉత్సవాలలో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తి, సంప్రదాయాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మనసులకు శాంతి, స్ఫూర్తిని ఇస్తాయని ఎమ్మెల్యే, తెలిపారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగేష్, సాయిలు, గోకుల్ ప్రసాద్, గంగయ్య, సునీల్ కుమార్ వర్మ, పార్వతి, శ్యామ్ సుందర్, చిన్న, గంగారాం, స్థానిక నాయకులు విజయ్ రామ్ రెడ్డి, కస్తూరి బాలరాజు, అడ్వకేట్ కమలాకర్, పరుష శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ సాయి, నవాబ్ భాయ్, సుంకరి చందు, తారా సింగ్, శివ నాయక్, చందు గౌడ్, నవీన్, అసిఫ్, చిన్న చౌదరి, మక్సూద్ భాయ్, గుట్ట వేణు యాదవ్, బౌరంపేట శ్రీనివాస్ రెడ్డి, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 489 మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఆమోదం



ఏపీ న్యూస్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): జిల్లాలోని కొంత మంది జర్నలిస్టులు అన్నవరం దేవస్థానం, సంక్షేమ హాస్టళ్ల అధికారులను ఫోన్ చేసి ప్రతికూల వార్తలు రాస్తామని బెదిరింపులకు పాల్పడినట్టు తన దృష్టికి వచ్చిందని, ఒకవేళ అక్రమాలు, తప్పులు జరిగి ఉంటే వార్తలు ప్రచురించాలే తప్ప, బెదిరింపులకు పాల్పడకూడదని కలెక్టర్ షణ్మోహన్ సగిలి హితవు పలికారు. అధికారులపై బెదిరింపులకు పాల్పడుతున్న జర్నలిస్టులపై చట్టపరమైన చర్యలు చేపడతామని కలెక్టర్ హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ కోర్టు హాలులో కాకినాడ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ రెండవ విడత సమావేశం కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2026-2027 ద్వైవార్షిక కాలానికి మీడియా సంస్థలు నుంచి అందిన 311 దరఖాస్తులను పరిశీలించిన అర్హులైన 252 మందికి అక్రిడిటేషన్ల జారీకి ఆమోదించామని తెలిపారు. అర్హతలు సమర్పించలేక పోయిన 59 దరఖాస్తులను డిఫర్ చేసినట్టు వెల్లడించారు. జనవరి 29న జరిగిన కమిటీ తొలి సమావేశంలో 237 మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీ చేయగా, మంగళవారం జరిగిన రెండవ సమావేశంలో కమిటీ మరో 252 మందికి అక్రిడిటేషన్లను ఆమోదించిందని కలెక్టర్ వెల్లడించారు. రెండు విడతల్లో మొత్తం 489 మందికి అక్రిడిటేషన్లు ఆమోదించామన్నారు.

## మరో ఇద్దరు అనాథ చిన్నారులకు పవన్ కల్యాణ్ ఆసరా
### తన జీతం నుంచి ప్రతి నెలా ఆర్థిక సాయం



ఏపీ న్యూస్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. మరో ఇద్దరు అనాథ చిన్నారులకు ఆసరగా నిలిచారు.. పిఠాపురం నియోజకవర్గం ప్రజలందరినీ తన సొంత కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్న పవన్ కల్యాణ్.. ఎవరికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా.. అది చిన్నదయినా.. పెద్దదయినా.. తక్షణం స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గవ్యాప్తంగా 42 మంది అనాథ చిన్నారులకు తన జీతం మొత్తాన్ని ఆర్థిక సాయం రూపంలో అందిస్తున్న ఆయన.. తాజాగా మరో ఇద్దరు చిన్నారుల బాధ్యతను స్వీకరించారు.


పిఠాపురం మండలం మాధవపురం గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులు రెండేళ్ల క్రితం తండ్రిని, ఇటీవల తల్లిని కోల్పోయారు. ఉండటానికి ఇల్లు కూడా లేక ఇబ్బందిపడుతున్న వారి దుస్థితిని పవన్ కల్యాణ్‌కు వివరిస్తూ సామాజిక మాధ్యమాల ద్వారా ఓ వీడియో సందేశం పంపారు. ఆ చిన్నారుల వేదన పవన్ కల్యాణ్‌ని కదిలించింది. ఆ చిన్నారులకు ప్రతి నెలా రూ. 5 వేల చొప్పున.. ఇద్దరికీ రూ. 10 వేలు అందించాలని తన కార్యాలయ అధికారులని ఆదేశించారు. ఏ ఆధారం లేని చిన్నారులకు తక్షణం ఇల్లు కట్టించి ఇచ్చే ఏర్పాటు చేయాలని సూచించారు. ఇద్దరు చిన్నారులను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీల్లో చేర్పించే ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆ బాధ్యతను కాకినాడ జిల్లా కలెక్టర్ కు అప్పగించారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..

## వాన్‌పిక్ కంపెనీకి ఎదురుదెబ్బ.. ఆ పిటిషన్ డిస్మిస్ చేసిన సుప్రీంకోర్టు



ఏపీ న్యూస్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): వాన్‌పిక్ కంపెనీకి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. జగన్ అక్రమాస్తుల కేసులో సీబీఐ చార్జ్‌షీట్ నుంచి తమ సంస్థ పేరును తొలగించాలని వేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది.వాన్‌పిక్ ఓడరేవుకు భూ కేటాయింపుల్లో అక్రమాలు, క్విడ్‌ప్రోకో జరిగిందంటూ గతంలో సీబీఐ అధికారులు అభియోగాలు మోపారు. వాన్‌పిక్ ప్రాజెక్టు ప్రైవేటు లిమిటెడ్ పేరుతో భూసేకరణ జరిగిందని సీబీఐ అధికారులు పేర్కొన్నారు. అయితే తమ పేరును సీబీఐ చార్జ్‌షీట్ నుంచి క్వాష్ చేయాలని 2022 జూలైలో వాన్‌పిక్ కంపెనీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. సీబీఐ నమోదు చేసిన అభియోగాలను సీబీఐ స్పెషల్ కోర్టు పరిగణనలోకి తీసుకుంది.. దానికి గల కారణాలను చెప్పలేదంటూ వాన్‌పిక్ యాజమాన్యం ఆ పిటిషన్‌లో పేర్కొంది. ఆ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో వాన్‌పిక్ కంపెనీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై తాజాగా జస్టిస్ సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై విచారణకు నిరాకరిస్తూ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

# ప్రచారం ఎక్కువ.. పని తక్కువ.. ఏపీ సీఎం చంద్రబాబు విజన్‌పై వైఎస్ జగన్ సెటైర్లు





ఏపీ న్యూస్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఏపీ సీఎం చంద్రబాబు పనితీరుపై మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సెటైర్లు వేశారు. ప్రచారం ఎక్కువ.. పని తక్కువ అన్నట్లుగా చంద్రబాబు విజన్ ఉందని ఎద్దేవా చేశారు. పన్నుల ఆదాయంలో దేశంలో ఏపీ 22వ ర్యాంకులో ఉందని.. అయినప్పటికీ చంద్రబాబు మోసాలు, అబద్ధాలు ఆగకుండా కొనసాగుతున్నాయని విమర్శించారు.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తీవ్రమైన ఆర్థిక మందగమనాన్ని ఎదుర్కొంటుందనేందుకు ప్రభుత్వ ఆదాయాలే సాక్ష్యంగా నిలుస్తున్నాయని జగన్ తెలిపారు. కానీ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కల్పిత జీఎస్‌డీపీ గణాంకాలతో ప్రజలను మభ్యపెట్టి, రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందనే తప్పుడు భావన కలిగిస్తోందని పేర్కొన్నారు.

2024-25లో రాష్ట్ర ఆర్థిక వృద్ధి 11.75% (నామినల్ జీఎస్‌డీపీ)గా ఉందని, జాతీయ వృద్ధిరేటు 9.8% మాత్రమేనని; అలాగే 2025-26లో రాష్ట్ర వృద్ధి 10.75%గా ఉంటుందని, జాతీయ వృద్ధిరేటు 8.0% మాత్రమేనని చంద్రబాబు ప్రభుత్వం సోమవారం ప్రకటించిందని తెలిపారు. దీని ప్రకారం 2023-24 నుంచి 2024-25 మధ్య రెండేళ్ల కాలానికి సగటు వార్షిక వృద్ధిరేటు (సీఏజీఆర్) 11.09%గా చూపిస్తోందన్నారు. అంతేకాదు, వాస్తవ జీఎస్‌డీపీ వృద్ధి పరంగా ఈ ఏడాది రాష్ట్రం దేశంలో 3వ స్థానంలో ఉందని కూడా ప్రభుత్వం చెబుతోందని పేర్కొన్నారు. అయితే ఇవేవీ స్వతంత్ర సంస్థలు విడుదల చేసిన గణాంకాలు కావు, ఇవి పూర్తిగా చంద్రబాబు కార్యాలయంలో తయారుచేసిన అంకెలే. వాటినే వాస్తవాలుగా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

ఈ గణాంకాలు నిజమైతే, ప్రభుత్వ ఆదాయాల్లోనూ అదే స్థాయి వృద్ధి కనిపించాలని జగన్ అన్నారు. కానీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తొలి 9 నెలల సీఏజీ గణాంకాలు చూస్తే వాస్తవ పరిస్థితులు ఎంత భిన్నంగా ఉన్నాయో స్పష్టమవుతోందని అన్నారు. ఆశ్చర్యకరంగా, రెండేళ్ల కాలంలో ప్రభుత్వ పన్ను ఆదాయాల వృద్ధి కేవలం 1.97% సీఏజీఆర్ మాత్రమే అని వివరించారు. 11.09% వంటి భారీ జీఎస్‌డీపీ వృద్ధి చూపిస్తున్న రాష్ట్రం, పన్ను ఆదాయాల్లో మాత్రం కేవలం 1.97% వృద్ధి సాధించడం ప్రపంచంలోని ఆర్థిక నిపుణులందరికీ ఆశ్చర్యంగా అనిపించక మానదని అన్నారు.. ఇది 'విజనరీ' నాయకత్వంలో తయారుచేసిన కల్పిత గణాంకాల వల్లే ఇలాంటి అంకెలు సాధ్యమవుతాయని విమర్శించారు. ఇంకా, ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తొలి 9 నెలల 23 రాష్ట్రాల పన్నుల ఆదాయాలను సీఏజి అప్‌లోడ్ చేసిందని.. పన్ను ఆదాయాల వృద్ధి పరంగా ఇతర రాష్ట్రాలతో ఆంధ్రప్రదేశ్‌ను పోలిస్తే అత్యంత ఆందోళనకరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు.

ఈ 23 రాష్ట్రాల్లో, పన్ను ఆదాయాల వృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ 22వ స్థానంలో ఉందని జగన్ తెలిపారు. అంటే చివర నుంచి రెండో స్థానంలో ఉందని పేర్కొన్నారు. అదే కాలంలో కేంద్ర ప్రభుత్వ స్థూల పన్ను ఆదాయాలు 9.64% పెరిగితే, ఆంధ్రప్రదేశ్ పన్ను ఆదాయాలు మాత్రం 1.97% మాత్రమే పెరిగాయన్నారు. అయినా కూడా, చంద్రబాబు గారి ప్రకారం ఆర్థిక రంగంలో ఆంధ్రప్రదేశ్ పనితీరు కేంద్ర ప్రభుత్వానికంటే మెరుగైనదట అని విమర్శించారు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ఏదైనా విషయంలో మొదటి స్థానం సాధించగలదంటే, అది కేవలం ప్రభుత్వ అప్పులు, అవినీతి, రాజకీయ కక్షసాధింపు చర్యలు, మరియు తప్పుడు ప్రచారం లాంటి విషయాల్లో మాత్రమే అని సెటైర్లు వేశారు.


## శ్రీశైలంలో శివస్వాములపై పోలీసుల దాడి



ఏపీ న్యూస్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): : శివరాత్రి సమీపిస్తున్న వేళప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం లో అమానుష ఘటన చోటు చేసుకుంది. శివస్వాములపై పోలీసులు లాఠీలతో విరుచుకుపడ్డారు. ఉదయం నుంచి పడిగాపులు కాస్తున్న భక్తులను గంటల కొద్ది క్యూలో నిలిపి వేయడమే కాకుండా.. దర్శనం కోసం వచ్చిన శివస్వాములపై లాఠీతో దాడికి తెగబడ్డారు.

శ్రీశైలం ఆలయ సిబ్బంది నిర్వహణ లోపంతో సోమవారం గందరగోళం నెలకొంది. సిబ్బంది నిర్వహణ లోపంతో క్యూ లైన్లలో గంటల తరబడి నిల్చున్న శివస్వాములు ఒక్కసారిగా దర్శనం కోసం ఎగబడ్డారు. దాంతో, వారిని అదుపు చేసేందుకు పోలీసులు లాఠీలకు పని చెప్పారు. భక్తులు, శివస్వాములను భయభ్రాంతులకు గురి చేస్తూ.. చితకబాదారు. పోలీసులు శివస్వాములపై దాడి చేయడాన్ని పలువురు ఖండించారు. సిబ్బందిని వదిలేసి తమపై దాడికి పాల్పడడం హేయమైన చర్య అని శివస్వాములు పోలీసులపై మండిపడ్డారు. ఈ ఘటనపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

## ఇకపై రిజిస్టర్‌లు బంద్.. ఏపీ అసెంబ్లీలో డిజిటల్ అటెండెన్స్



ఏపీ న్యూస్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై అసెంబ్లీలో రిజిస్టర్ అటెండన్స్‌లు ఉండవని చెప్పారు. డిజిటల్ విధానంలో ఎమ్మెల్యే హాజరును నమోదు చేసుకుంటామని స్పష్టం చేశారు. ఇది నేటి నుంచి అమలు చేస్తామని అన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు సభలోకి రాకుండానే రిజిస్టర్‌లో సంతకాలు చేసి వెళ్లిపోతున్నారని.. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఇదిలా ఉంటే.. రేపటినుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతాయి. ఉదయం 10:30 గంటలకు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తారు. సుమారు 20 పనిదినాల పాటు సభను నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను ఈ నెల 14న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. అదే రోజున వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు వ్యవసాయ బడ్జెట్‌ను సమర్పించనున్నారు.

## రాష్ట్రంలో హృదయ విదారక ఘటన
### బైకుపై మృతదేహంతో పదికిలోమీటర్ల ప్రయాణం



ఏపీ న్యూస్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల జిల్లాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. మహాప్రస్థానం వాహనాలు అందుబాటులో లేకపోవడంతో బైకుపైనే మృతదేహాన్ని పది కిలోమీటర్లు తీసుకెళ్లారు. ఈ ఘటన కర్లపాలెం మండలంలో చింతయపాలెం పంచాయతీ రాళ్లచెరువులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. రాళ్లచెరువు గ్రామానికి చెందిన నక్క నాగేశ్వరరావుకు గుండెనొప్పి వచ్చింది. వెంటనే అతని సోదరులు బైకుపై బాపట్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే నాగేశ్వరరావు మృతి చెందాడని చెప్పారు. దీంతో నాగేశ్వరరావు మృతదేహాన్ని తరలించడానికి మహాప్రస్థానం వాహనాలు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించారు. వారు డబ్బులు ఎక్కువగా డిమాండ్ చేశారు. భరించలేమని భావించి.. పది కిలోమీటర్లు బైకుపైనే ప్రయాణం చేసి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చారు. పేదలకు ఏ ఆపద వచ్చినా మేము ముందు ఉంటాం అనే స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ నాయకులు, సంఘసంస్కర్తలు ఇలాంటి సమయంలో ఎందుకు ముందుకు రారు అని గ్రామస్తులు, కుటుంబసభ్యులు ప్రశ్నించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అప్పుల ఊబిలో తెలుగు రాష్ట్రాల రైతులు.. కేంద్రం అధికారిక ప్రకటన



ఏపీ న్యూస్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): రైతుల అప్పులపై కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కీలక ప్రకటన చేశారు. మంగళవారం లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ.. రైతులు అధిక అప్పులు తీసుకున్న రాష్ట్రాల జాబితాను వెల్లడించారు. మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్, ఐదో స్థానంలో తెలంగాణ ఉన్నట్లు తెలిపారు. దేశంలోనే ఏపీ రైతులపై అధిక అప్పుల భారం ఉన్నట్లు చెప్పారు. జూలై 2018 నుంచి జూన్ 2019 మధ్య ఏపీ రైతు సగటు అప్పు రూ.2,35,554, తెలంగాణ రైతు సగటు అప్పు రూ.1,52,113 ఉన్నట్లు స్పష్టం చేశారు.

ఇదిలా ఉంటే.. దేశఆర్థిక వ్యవస్థకు మూలం గ్రామీణ, వ్యవసాయ రంగాలే. 1991 తర్వాత చేపడుతున్న ఆర్థిక సంస్కరణలు ఇండియాను ప్రపంచంలోనే ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మలిచినా, వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోతుండటంతో దేశంలో ఉపాధి అవకాశాలు మెరుగు పడటం లేదు. మరోవైపు రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. రుణమాఫీ, మీరా వంటి ఉపశమన చర్యలు సమస్య మూల కారణాలను పరిష్కరించలేకపోతున్నాయి.

## కట్ట మైసమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి పలహారం బండి ఊరేగింపు



కుత్బుల్లాపూర్ 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): సూరారం కాలనీ పరిధిలోని శ్రీ వినాయక నగర్ లో ఫలహార బండి కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ శ్రీ కట్ట మైసమ్మ జాతర సందర్భంగా ఫలహార బండి కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కట్ట మైసమ్మ తల్లి అందరి మీద తల్లి కటాక్షాలు ఉండాలని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ తల్లికి నైవేద్యం పూజ కార్యక్రమాలు చేసి తల్లిని అందర్నీ ఆశీర్వదించాలని కోరుకున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు శ్రీ వినాయక యువజన సంఘం అధ్యక్షులు శీలం వీరేందర్ కుమార్, జనరల్ సెక్రెటరీ గుమ్మడి శ్యామ్ రావు, ట్రెజరర్ వేణుగోపాల్, వైస్ ప్రెసిడెంట్ నరోత్తం రెడ్డి, కమిటీ సభ్యులు వెంకటేష్, సురేందర్, శ్రీకాంత్, వెంకటేష్, అరవింద్, మహేష్ యాదవ్, సాయికుమార్, చేతన్, సాయి, అయ్యప్ప, శ్యామ్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## బెస్ట్ రిపోర్టర్ అవార్డు తీసుకున్న యం దివాకర్



కుత్బుల్లాపూర్ 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): క్రాంతి న్యూస్ న్యూస్ ఛానల్ లో పనిచేస్తున్న యం దివాకర్ కు ఉమెన్ రైట్స్ తరఫున బెస్ట్ రిపోర్టర్అవార్డు ఇవ్వడం జరిగింది ఏ కార్యక్రమం లో అయినా ముందుండి చురుకుగా పని చేస్తున్నందుకు ఎంపిక చేసి బెస్ట్ రిపోర్టర్ అవార్డు ఇవ్వడం జరిగింది అవార్డు ఇచ్చినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు ఇంకా ముందు మంచి మంచి కార్యక్రమాలు చేసి అటు ప్రజలకు అధికారులకు వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను ఏమున్నా అధికారులకు చేరవేస్తూ ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ అవార్డు ఎంపిక చేసి నాకు ఇచ్చినందుకు కొంపల్లి సత్యనారాయణ గుప్తా కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ 22వ వార్షికోత్సవ జాతర కార్యక్రమంలో పాల్గొన్న కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మహాదేవపురం డివిజన్ పరిధిలోని బాలయ్య నగర్ లో వెలిసిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ 22 వ వార్షికోత్సవ జాతర మహోత్సవలు సందర్భంలో ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలు, ఆరోగ్యం, సమృద్ధి పొందాలని కోరారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత శాంతిని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు, సంజీవరెడ్డి,బట్ట పాల కృష్ణ, మైసిగారి శ్రీనివాస్, హమ్మి రెడ్డి, ఆలయ కమిట్టి సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



ఇనుగుర్తి,10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మండల కేంద్రంలోని విజ్ఞాన్ హై స్కూల్లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన స్వయం పరిపాలన దినోత్సవం మంగళవారం నిర్వహించినట్లు పాఠశాల హెచ్ఎం గంజి అర్చన రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం అర్చన రెడ్డి మాట్లాడుతూ పాఠశాల దశనుండి విద్యార్థులలో నైపుణ్యత పెంపొందించే విధంగా, మాట్లాడే ధైర్యం, స్పష్టత పెరగడంతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఈ స్వయం పరిపాలన దినోత్సవం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ జనగామ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు ఘనంగా నిర్వహణ



జాఫర్గఢ్ 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): కూనూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన సీఎం కప్ 2026 జిల్లా బాల్ బ్యాట్మెంటన్ ఎంపిక పోటీలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ పర్వాజ్ అధ్యక్షత వహించారు. జనగామ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సహకారంతో,డివైఎస్ఓ ఆధ్వర్యంలో ఈ పోటీలు విజయవంతంగా జరిగాయని ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు,జనగామ జిల్లా ఇన్‌చార్జ్ గాదెపాక అయోధ్య ఒక ప్రకటనలో తెలిపారు.క్రీడల ద్వారా యువతలో శారీరక దృఢత్వం,క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని నిరూపిస్తూ,సీఎం కప్ 2026 పోటీలలో భాగంగా జనగామ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు ఘనంగా నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి సుమారు 100 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.బాల,బాలికల విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన మొత్తం 22 మంది క్రీడాకారులను ఎంపిక చేసి వారి జాబితాను డివైఎస్ఓ కార్యాలయానికి అందజేసినట్లు అయోధ్య తెలిపారు.ఎంపికైన క్రీడాకారులు ఈ నెలలో ఖమ్మం నగరంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీల్లో జనగామ జిల్లాను ప్రతినిధ్యం వహించనున్నారు.ఈ ఎంపిక ప్రక్రియలో ఉమ్మడి జిల్లా కార్యదర్శి కాటంరాజు రెడ్డి,ఉపాధ్యక్షులు నిరటి ప్రభాకర్,స్థానిక పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్, అశ్వరావుపల్లి పీడీ మచ్చ రాజేందర్,దేవరుప్పుల పీడీ ఎం.యాదగిరి,సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు,కోచ్ ముచ్చ సుధాకర్ రెడ్డి కీలకంగా వ్యవహరించి నైపుణ్యం గల క్రీడాకారులను ఎంపిక చేశారు.క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు, ఫిజికల్ డైరెక్టర్లకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసినట్లు గాదెపాక అయోధ్య తెలిపారు. క్రీడాకారులను ఉద్దేశించి గాదెపాక అయోధ్య మాట్లాడుతూ."బాల్ బ్యాడ్మింటన్‌ను కేవలం టైం పాస్‌గా కాకుండా ఒక వృత్తిగా,ఫ్యాషన్‌గా తీసుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ క్రీడను ఎస్‌జీఎఫ్ లో ప్రవేశపెట్టనున్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ మైనారిటీ పాఠశాల పీఈటీ ఉష,కూనూర్ ఉన్నత పాఠశాల వాలీబాల్ కోచ్,ఇన్స్పెక్టర్ చందా సాంబరాజు,తిడుగు పీఈటీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అపదలో ఆదర్శంగా నిలిచిన అంబేడ్కర్ యూత్ అసోసియేషన్

### మృతి చెందిన అంగన్‌వాడీ టీచర్ కుటుంబానికి ఆర్థిక సాయం



వనపర్తి, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): పెద్దమందడి మండలం కేంద్రంలో స్థానిక అంగన్‌వాడీ టీచర్ చిట్టెమ్మ ఆకస్మిక మృతితో వారి కుటుంబంలో తీరని లోటును మిగిల్చింది. వారి నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె మరణంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉండగా, అంబేడ్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు.యూత్ అసోసియేషన్ సభ్యులందరూ కలిసి తమ వంతు సహాయంగా రూ. 20,000/- నగదును సేకరించి,బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడంలో తాము ఎప్పుడూ ముందుంటామని ఈ సందర్భంగా యువత నిరూపించారు.అంబేడ్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని చేసిన ఈ సాయాన్ని గ్రామస్తులు మరియు పెద్దలు అభినందించారు.

## 12న జరగనున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కే వైఎం) పిలుపు



వరంగల్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): అబ్బనికుంటలోని తెలంగాణ రైతు సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. అమెరికాతో భారత ప్రభుత్వం కుదుర్చుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం వల్ల చౌక వ్యవసాయ ఉత్పత్తులు దేశంలోకి ప్రవేశించి భారత రైతులు తీవ్రంగా నష్టపోతారని ఎస్‌కే వైఎం నాయకులు హెచ్చరించారు. అమెరికా రైతులకు 50 శాతం సబ్సిడీ ఇస్తే భారత ప్రభుత్వం కేవలం 3 శాతం మాత్రమే ఇస్తోందని విమర్శించారు. ఎంఎస్‌పీ హామీ అమలు చేయకపోవడం, ఎరువుల సబ్సిడీ తగ్గించడం, యూరియా కొరత సృష్టించడం, విద్యుత్ చట్టం–2025తో ఉచిత విద్యుత్‌ను దూరం చేయడం, ఉపాధి హామీ పథక నిధులు తగ్గించడం మోడీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే వైఎం జిల్లా కన్వీనర్లు సోమిడి శ్రీనివాస్, రాచర్ల బాలరాజు, చిర్ర సూరి, వల్లందాస్ కుమార్, సుధమల్ల భాస్కర్, టీయూసీఐ నాయకులు కొత్తపల్లి రవి, ఊరటి హంసల్ రెడ్డి, ముఖిడి పీరయ్య, బొజ్జం కర్ణాకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘానికి మెమోరాండం సమర్పించిన హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షురాలు దారా మౌనిక




కూకట్పల్లి, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): జిల్లాల నుండి పనిచేసే ఉద్దేశ్యంతో హైదరాబాద్‌లో నివసిస్తున్న అనేక మంది ఓటర్లను మేము గమనించాము. వారు తమ ఓటు వేయడానికి చెల్లింపు సెలవు ఇవ్వాలని మేము కోరామని. ఎన్నికల సంఘాన్ని టిఎస్ ఆర్టీసీ నుండి ప్రత్యేక బస్సు సేవలను ఏర్పాటు చేయాలని మేము కోరుతున్నాము, తద్వారా వారు తమ సొంత ప్రాంతాలకు వెళ్లి ఓటు వేయవచ్చు, ప్రయాణ సేవలు అందించినట్లయితే ఓటింగ్ శాతం పెరుగుతుంది...ఈ విషయాలపై ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించినందుకు ఎన్నికల సంఘానికి మేము కృతజ్ఞతలు తెలుపుచున్నాము.. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఆర్ టి ఐ, హ్యూమన్ రైట్స్ ఆక్టివిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు దారా మౌనిక, జనరల్ సెక్రటరీ. వెంకట్ నరసింహ రెడ్డి, రాష్ట్ర అవగాహన కార్యక్రమం ఇన్‌ఛార్జ్ ఏ సాయి ప్రసాద్ రావు, రాష్ట్ర కో–ఆర్డినేటర్ ఏ. సాయి వెంకట్ రావు, రాష్ట్ర ఇన్‌ఛార్జ్

## త్రాగునీటి సమస్యను తీర్చిన మోజెర్ల సర్పంచ్ కె. చంద్రశేఖర్



వనపర్తి, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): త్రాగు నీటి సమస్యను పరిష్కారించిన మోజర్ల గ్రామ సర్పంచ్ కె. చంద్రశేఖర్ మోజర్ల గ్రామంలోని ఎర్రకుంట కాలనిలో భాగమైన కొన్ని నివాస కుటుంబాలకు మిషన్ భగీరథ పైప్ లైన్,నల్లలు లేక ఇబంది పడుతున్న విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కె.చంద్రశేఖర్ స్పందించి పైప్ లైన్ వేయించి వారి సమస్యను తీర్చరు ఇందుకు గాను కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## టీజీ24 టివీ నూతన సంవత్సర క్యాలెండర్ ను, ఆవిష్కరించిన, మాచర్ల తిరుమలరావు.



ఖమ్మం, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): టీజీ24 టివి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన, ఖమ్మం మానస కాంప్లెక్స్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మాచర్ల తిరుమలరావు. అనంతరం మాట్లాడుతూ, మా యూనియన్ వర్కర్స్ కు మరియు ఖమ్మం ప్రజలకు మొదటగా, మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసారు. మా మానస కాంప్లెక్స్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, మేము చేసే ప్రతి కార్యక్రమాలను, ప్రచురించి, మా యూనియన్ వర్కర్స్ కి చేరువయ్యేలా చేస్తూ, సభ్యుల సమస్యలను, మా దృష్టికి తీసుకువస్తూ, వాటిని మేము పరిష్కరించేలా చేస్తున్న, టీజీ24 టీవీ యాజమాన్యానికి అభినందనలు తెలియజేసారు. అలాగే టీజీ24 టీవీ ప్రజా సమస్యలను, ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్తూ, ప్రభుత్వ పథకాలను కూడా ప్రజలకు తెలియపరుస్తూ, ప్రజా చైతన్యానికి తోడ్పాటు అవుతూ, సామాన్య ప్రజల మన్ననలను పొందుతూ, ముందుకు సాగుతుందని అన్నారు. మీ న్యూస్ ఛానెల్ ఎల్లప్పుడూ ప్రజల గొంతుకగా ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ తోడుపాటు అందిస్తూ, ముందుకు సాగాలని పేర్కొన్నారు.

## ది గాడ్ తెరిస్సా మహిళా మండలి కి మరువలేని సేవలు అందిస్తున్న అధికారులు

ఖమ్మం, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఖమ్మం ది గాడ్ తెరిస్సా మహిళా మండలి కి మరువలేని సేవలు అందిస్తున్న డి.ఎం అండ్ హెచ్.ఓ మరియు అడిషనల్ డి.ఎం అండ్ హెచ్.ఓ ఆధ్వర్యంలో, ది గాడ్ తెరిసా మహిళా మండలి కమ్యూనిటీలోని, నిస్సహాయ స్థితిలో ఉన్న మహిళలకు మరియు రేషన్ కార్డులు లేని వారికి బియ్యం, కందిపప్పు, బెల్లం వంటి నిత్యావసర వస్తువులను అందిస్తూ, ఎంతో మద్దతుగా నిలుస్తున్నారు. అలాగే మాకు ఇండ్ల విషయంలో కూడా వారు ఎంతో కృషి చేస్తున్నారు. మా సేవా కార్యక్రమాల్లో మా డి.పి.ఎం మేడం కూడా మాకు ఎంతో అండగా ఉంటూ, సపోర్ట్ చేస్తున్నారు. వీరందరికీ మా ధన్యవాదాలు. మా కమ్యూనిటీని గుర్తించి, మమ్మల్ని ముందుకు తీసుకువెళు న్నందుకు సార్ వాళ్ళకు 'ది గాడ్ తెరిస్సా మహిళా మండలి' సంస్థ తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ, మాకు టైలరింగ్, బ్యూటీషియన్ శిక్షణ మరియు ఇళ్ల విషయంలో ఎన్నో అవకాశాలు కల్పిస్తామని, సార్ వారు మరియు డి.పి.ఎం డ్యాప్యూ (స్వప్న మాధురి మేడం) మాకు ఎంతో సపోర్టింగ్‌గా ఉన్నారు. మా కమ్యూనిటీ అభివృద్ధికి వారు చేస్తున్న కృషికి మా కృతజ్ఞతలు అంటూ, ది గాడ్ తెరిస్సా మహిళా మండలి సంస్థ వారు, ఈ సందర్భంగా తెలియజేసారు.

# లివర్ ఆరోగ్యంగా ఉండాలంటే.. ఎప్పటికప్పుడు వీటిని తీసుకోవాల్సిందే..!




హెల్త్ న్యూస్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): మన శరీరంలో కాలేయం అనేక విధులను నిర్వర్తిస్తుంది. శరీరం నుండి విషాన్ని బయటకు పంపించడం, శరీర జీవక్రియలను నిర్వహించడం, జీర్ణక్రియకు మద్దతు ఇవ్వడం, శరీరానికి అవసరమైన పోషకాలను నిల్వ చేయడం ఇలా అనేక రకాల విధులను ప్రతిరోజూ నిర్విరామంగా నిర్వర్తిస్తుంది. కాలేయ ఆరోగ్యం ఏ మాత్రం దెబ్బతిన్నా మొత్తం శరీర ఆరోగ్యం దెబ్బతింటుంది. కనుక కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా అవసరం. సరైన ఆహారాన్ని తీసుకోవడంతో పాటు కొన్ని సులభంగా తయారు చేసుకునే పానీయాలను తీసుకోవడం ద్వారా కాలేయాన్ని శుభ్రపరుచుకోవడంతో పాటు కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరిచే పానీయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

నీరు, గ్రీన్ టీ..

కాలేయం ఆరోగ్యంగా ఉండాలంటే నీటిని ఎక్కువగా తాగాలి. నీరు తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్ గా ఉండడంతో పాటు శరీరం నుండి విషాలు ఎక్కువగా బయటకు తొలగిపోతాయి. అలాగే క్రీమ్, చక్కెర వంటివి లేకుండా బ్లాక్ కాఫీ తాగడం వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోకుండా ఉంటుంది. దీనిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కాలేయంలో కొవ్వు పేరుకుపోకుండా చేయడంలో సహాయపడతాయి. దీంతో ఫ్యాటీ లివర్, సిర్రోసిస్ వంటి కాలేయ సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి. క్రమం తప్పకుండా గ్రీన్ టీని తీసుకోవడం వల్ల కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. దీనిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి కాలేయ ఆరోగ్యాన్ని కాపాడడంలో మనకు దోహదపడతాయి.

బీట్ రూట్, నిమ్మకాయ..

బీట్‌రూట్ రసం కూడా కాలేయ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది కాలేయానికి ఒక సహజ టానిక్ లాగా పని చేస్తుంది. బీట్‌రూట్ రసంలో ఉండే బీటాలైన్లు, నైట్రేట్లు కాలేయం నిర్విషీకరణ ఎంజైమ్‌లను పెంచుతాయి. బీట్‌రూట్ రసం తీసుకోవడం వల్ల కాలేయ వాపు తగ్గుతుంది. అలాగే ఆకుకూరలు, క్యారెట్లు, సెలెరీ వంటి వాటితో జ్యూస్ చేసి తీసుకోవడం వల్ల కాలేయంలో డీటాక్సిఫికేషన్ ప్రక్రియతో పాటు కాలేయం ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. రోజూ ఒక గ్లాస్ నిమ్మకాయ నీరు తాగడం వల్ల కాలేయం సహజంగా శుభ్రపడుతుంది. నిమ్మకాయ నీరే అని చాలా మంది తేలికగా తీసుకుంటారు. కానీ కాలేయాన్ని శుభ్రపరచడంలో ఇది ప్రభావవంతంగా పని చేస్తుంది. అదే విధంగా ఉసిరికాయ జ్యూస్ కూడా కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. దీనిలో విటమిన్ సితో పాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా సమృద్ధిగా ఉంటాయి. ఇవి కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో మనకు సహాయపడతాయి.

కొబ్బరి నీళ్లు..

కొబ్బరి నీరు కూడా కాలేయ ఆరోగ్యానికి మద్దుతు ఇస్తాయి. కొబ్బరి నీటిని తాగడం వల్ల శరీరం హైడ్రేటెడ్ గా ఉంటుంది. శరీరానికి కావల్సిన ఎలక్ట్రోలైట్స్, పోషకాలు అందుతాయి. అల్లం శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. అల్లం కషాయాన్ని తీసుకోవడం వల్ల వాపు తగ్గి కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. జీలకర్ర నీరు కూడా కాలేయానికి మేలు చేస్తుంది. జీలకర్ర నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. తద్వారా కాలేయంపై ఒత్తిడి తగ్గుతుంది. కాలేయంలో డిటాక్సిఫికేషన్ ప్రక్రియ కూడా సమర్థవంతగా జరుగుతుంది. ఇలాంటి సహజసిద్ధమైన పానీయాలను తీసుకోవడం వల్ల కాలేయం పనితీరు మెరుగుపడడంతో పాటు కాలేయ ఆరోగ్యం కూడా సరిగ్గా ఉంటుంది. ఈ పానీయాలను తాగడం వల్ల మొత్తం శరీరానికి కూడా మేలు కలుగుతుంది.

# ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..? అయితే మీకు డయాబెటిస్ ఇప్పుడిప్పుడే స్టార్ట్ అవుతుందని అర్థం..!




హెల్త్ న్యూస్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): జీవనశైలిలో వస్తున్న మార్పుల కారణంగా మనలో చాలా మంది డయాబెటిస్ బారిన పడుతున్నారు. జంక్ ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం, ఒత్తిడి, వ్యాయామం చేయకపోవడం, నిద్రలేమి, ఊబకాయం వంటి వివిధ కారణాల వల్ల మనలో చాలా మంది ఈ సమస్య బారిన పడుతున్నారు. ముఖ్యంగా స్త్రీల కంటే పురుషులను ఈ వ్యాధి ఎక్కువగా ప్రభావితం చేస్తుందని వైద్యులు చెబుతున్నారు. రోజువారి అలసట, ఉద్యోగ ఒత్తిడి వంటి కారణాల వల్ల పురుషులు దీని బారిన ఎక్కువ పడుతున్నారని వైద్యులు చెబుతున్నారు. డయాబెటిస్ ప్రారంభ లక్షణాలను ముందుగా గుర్తించకపోవడం వల్ల ఈ సమస్య మరింత తీవ్రతరం కావడంతోపాటు అనేక దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు కూడా దారి తీస్తుందని వారు తెలియజేస్తున్నారు. డయాబెటిస్ ను ముందుగా గుర్తించడంద్వారా దానిని నివారించడంతో పాటు జీవనశైలిలో మార్పులు చేసుకునే అవకాశం ఉంటుంది.

అధికంగా మూత్ర విసర్జన..

ప్రారంభ సంకేతాలతో పాటు శరీరంలో కనిపించే మార్పులను గుర్తించడం వల్ల రోగనిర్ధారణ త్వరగా చేయడంతో పాటు మెరుగైన చికిత్సను తీసుకునే వీలు ఉంటుంది. డయాబెటిస్ వ్యాధి బారిన పడినప్పుడు మనలో కనిపించే ప్రారంభ లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. రక్తంలో అదనంగా ఉండే గ్లూకోజ్ మూత్రపిండాలపై ఒత్తిడి ఎక్కువగా ఉండేలా చేస్తుంది. దీంతో మూత్రం ఎక్కువగా తయారవుతుంది. మనం తరచూ మూత్రవిసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. రాత్రి సమయంలో మూత్ర విసర్జన మరింత ఎక్కువగా ఉంటుంది. అధికంగా మూత్రవిసర్జన చేయడం వల్ల శరీరం డీహైడ్రేషన్ కు గురవుతుంది. దీంతో దాహం ఎక్కువ అవుతుంది. తగినంత విశ్రాంతి తీసుకున్నప్పటికీ డయాబెటిస్ ఉన్న వారిలో నిరంతరం అలసటగా ఉంటుంది. శరీర కణాలు శక్తి కోసం గ్లూకోజ్ ను సమర్థవంతంగా ఉపయోగించుకోకపోవడం వల్ల అలసట ఎక్కువగా ఉంటుంది. శరీరంలో తగినంత ఇన్సులిన్ లేకపోవడం వల్ల శక్తి కోసం కండరాలు కొవ్వును విచ్ఛినం చేయడం ప్రారంభిస్తాయి. దీంతో శరీర బరువు తగ్గుతుంది. కడుపు నిండా తిన్న తరువాత ఆకలి ఎక్కువగా అవుతుంది. డయాబెటిస్ ను సూచించే లక్షణాల్లో ఇది కూడా ఒకటి.

కంటి చూపు మసకబారడం..

రక్తంలో అధిక చక్కెర స్థాయిలు ఉండడం వల్ల కళ్ల ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. ఫలితంగా కంటి చూపు మసకబారినట్టుగా కనిపిస్తుంది. మధుమేహం ఉన్నవారిలో గాయాలు నెమ్మదిగా నయం అవుతాయి. మధుమేహం కారణంగా శరీరంలో రోగనిరోధక వ్యవస్థ పనితీరు తగ్గడం వల్ల ఇలా జరుగుతుంది. అలాగే రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండడం వల్ల నరాలు దెబ్బతింటాయి. దీంతో చేతులు, కాళ్లల్లో తిమ్మిర్లు రావడం జరుగుతుంది. ఇటువంటి లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవడం చాలా మంచిది. డయాబెటిస్ ప్రారంభ లక్షణాలను ముందుగా గుర్తించడం వల్ల వ్యాధి మరింత తీవ్రతరం కాకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు. డయాబెటిస్ కారణంగా అంతర్గత అవయవాలతో పాటు మొత్తం శరీర ఆరోగ్యం దెబ్బతింటుంది. కనుక ఈ వ్యాధిని ముందుగా గుర్తించడం వల్ల శరీర ఆరోగ్యం దెబ్బతినకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు.

## భారత్ తో మ్యాచ్ కు పాక్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్




స్పోర్ట్స్ న్యూస్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): టీ20 వరల్డ్ కప్ మెన్ టోర్నమెంటు అనేక మలుపులు తిరుగుతోంది. తాజాగా టీంఇండియాతో పాక్జట్టు మ్యాచ్ ఆడేందుకు పాకిస్తాన్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం హాట్ టాపిక్ గా మారింది. సోమవారం రాత్రి ఐసీసీ, పీసీబీ, బీసీబీ, శ్రీలంక క్రికెట్ బోర్డుల సమావేశం అనంతరం.. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఆ దేశ ప్రధానితో విడిగా చర్చలు జరిపి ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. కాగా కొద్దిసేపటి క్రితమే బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు, శ్రీలంక క్రికెట్ బోర్డులు భారత్ తో ఈనెల 15న జరిగే మ్యాచ్ ఆడాలని విజ్ఞప్తి చేసిన కొద్ది గంటల్లోనే ఈ ప్రకటన రావడం గమనార్హం. దీంతో 15న జరగనున్న మ్యాచ్ యథాతథంగా జరుగుతుందని ఐసీసీ పేర్కొంది.

కాగా దాయాది దేశాల మధ్య పోరుపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ ప్రేమికులు ఆసక్తిగా టీవీలకు అతుక్కుపోయి మ్యాచ్ తిలకించనున్నారు. అయితే భారత్ లో తాము మ్యాచులు ఆడబోమని, వేదికలు మార్చాలని బంగ్లా క్రికెట్ బోర్డు ఐసీసీ ని కోరగా.. అందుకు ఐసీసీ తిరస్కరించింది. దీంతో తాము టీ20 వరల్డ్ కప్ లో పాల్గొనడం లేదని ప్రకటించింది. అయితే తాము బంగ్లాదేశ్ కు మద్దతు ఇస్తున్నామని, తాము కూడా భారత్ తో జరిగే మ్యాచులు ఆడబోమని పాక్ క్రికెట్ బోర్డు పేర్కొంది. అందుకు అనుగుణంగానే ఇటీవల భారత్-పాక్ మ్యాచ్ ను పాక్ బాయ్ కాట్ చేసింది.

### 2025-26కు సెంట్రల్ కాంట్రాక్ట్ ప్రకటించిన బీసీసీఐ

## రోహిత్, కోహ్లీలకు పెద్ద షాక్




స్పోర్ట్స్ న్యూస్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) 2025--26 సీజన్‌కు సంబంధించిన సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాను అధికారికంగా విడుదల చేసింది. అక్టోబర్ 1, 2025 నుంచి సెప్టెంబర్ 30, 2026 వరకు అమలులో ఉండే ఈ కాంట్రాక్టుల్లో పలు కీలక మార్పులు చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా ఈసారి ఏం గ్రేడ్‌ను పూర్తిగా రద్దు చేయడం అందరి దృష్టిని ఆకర్షించింది. గతంలో ఏం కేటగిరీలో ఉన్న సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను గ్రేడ్ బీలోకి మార్చడం కూడా విశేషంగా మారింది. ప్రస్తుతం వీరిద్దరూ టెస్టులు, టీ20ల నుంచి రిటైర్ అయి కేవలం వన్డే ఫార్మాట్‌కే పరిమితమవడం ఈ నిర్ణయానికి ప్రధాన కారణమని తెలుస్తోంది.

గ్రేడ్ ఏలో ముగ్గురికే చోటు

తాజా జాబితా ప్రకారం అత్యున్నత గ్రేడ్ అయిన గ్రేడ్ ఏలో కేవలం ముగ్గురు ఆటగాళ్లకు మాత్రమే అవకాశం లభించింది. వారు శుభ్‌మన్ గిల్ (టెస్ట్, వన్డే కెప్టెన్), జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా. ఇక గ్రేడ్ బీ కేటగిరీలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో పాటు కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, మొహమ్మద్ సిరాజ్, వాషింగ్టన్ సుందర్ చోటు దక్కించుకున్నారు. సీనియారిటీతో పాటు ఫార్మాట్ పరిమితులు కూడా ఈ విభజనలో ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. గ్రేడ్ సీ కేటగిరీలో యువ, మిడిల్ ఆర్డర్ ప్లేయర్లకు ప్రాధాన్యం ఇచ్చింది బీసీసీఐ. అక్షర్ పటేల్, రింకూ సింగ్, తిలక్ వర్మ, శివమ్ దుబే, సంజూ శాంసన్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాశ్ దీప్, ధృవ్ జురేల్, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, నితీష్ కుమార్ రెడ్డి, అభిషేక్ శర్మ, సాయి సుదర్శన్, రవి బిష్ణోయ్, రుతురాజ్ గైక్వాడ్ వంటి పలువురు ఇందులో చోటు సంపాదించారు.

మొత్తంగా 30 మంది పురుష క్రికెటర్లకు సెంట్రల్ కాంట్రాక్టులు మంజూరు చేసింది బీసీసీఐ. గత సీజన్‌లో గ్రేడ్ ఏ ఆటగాళ్లకు రూ.5 కోట్లు, గ్రేడ్ బీకి రూ.3 కోట్లు, గ్రేడ్ సీకి రూ.1 కోటి వార్షిక వేతనం ఉండేది. అయితే ఈ సారి వేతన నిర్మాణంలో మార్పులపై బీసీసీఐ ఇంకా స్పష్టత ఇవ్వలేదు. ఆటగాళ్ల గత ప్రదర్శన, ఆడిన మ్యాచ్‌ల సంఖ్య ఆధారంగానే కాంట్రాక్టులను నిర్ణయించినట్లు బోర్డు తెలిపింది.

మహిళా క్రికెటర్ల కాంట్రాక్టులు కూడా ప్రకటింపు

మహిళా క్రికెట్ విభాగంలో మొత్తం 21 మంది ప్లేయర్లకు కాంట్రాక్టులు దక్కాయి.

గ్రేడ్ ఏ: హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధానా, దీప్తి శర్మ, జెమిమా రోడ్రిగ్స్

ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శనతో జెమిమా బీ నుంచి ఏ గ్రేడ్‌కు ప్రమోషన్ పొందింది.

గ్రేడ్ బీ: స్నేహ్ రాణా ప్రమోషన్ పొందగా, షెఫాలి వర్మ, రిచా ఘోష్, రేణుకా సింగ్‌తో కలిసి కొనసాగనుంది.

ప్రస్తుతం మహిళా క్రికెటర్ల వేతన నిర్మాణం ప్రకారం గ్రేడ్ ఏకు రూ.50 లక్షలు, బీకి రూ.30 లక్షలు, సీకి రూ.10 లక్షలు అందుతున్నాయి. మొత్తంగా ఈ కాంట్రాక్ట్ జాబితా ద్వారా బీసీసీఐ భవిష్యత్ జట్టును యువతరం వైపు మళ్లిస్తున్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## స్మృతి సూపర్.. ఆటలో విజయం, సంపాదనలో సూపర్ స్టార్!



స్పోర్ట్స్ న్యూస్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): భారత మహిళా క్రికెట్‌కు గ్లోబల్ ఐకాన్‌గా మారిన స్మృతి మందాన.. గత రెండు సీజన్లుగా అసాధారణ విజయాలను అందుకుంటున్నారు. ప్రపంచ స్థాయి బ్యాటింగ్ ప్రదర్శనలతో పాటు కమర్షియల్‌గా కూడా భారీ ఎదుగుదల సాధించారు. 2025లో జరిగిన మహిళల క్రికెట్ వరల్డ్‌కప్‌లో భారత్‌కు చారిత్రాత్మక తొలి టైటిల్ అందించడంలో కీలక పాత్ర పోషించిన స్మృతి.. టోర్నమెంట్ టాప్ బ్యాటర్లలో ఒకరిగా నిలిచారు.

అంతర్జాతీయ క్రికెట్‌లో మెరుపులు మెరిపించిన స్మృతి మందాన.. ఫ్రాంచైజ్ క్రికెట్‌లోనూ ప్రభావం కొనసాచారు. 2026 ఫిబ్రవరిలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టును ముందుండి నడిపిస్తూ.. రెండో మహిళల ప్రీమియర్ లీగ్ టైటిల్‌ను అందించారు. ఫైనల్ మ్యాచ్‌లో స్మృతి ఆడిన మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆమెకు 'బిగ్ మ్యాచ్ ప్లేయర్'గా మరింత గుర్తింపు తీసుకొచ్చింది.మొత్తంగా స్మృతి మహిళా క్రికెట్‌లో అత్యంత విలువైన ఆటగాళ్లలో ఒకరిగా మారారు. 2026 నాటికి ఆమె నెట్ వర్త్ సుమారు రూ.34 కోట్లు నుంచి రూ.40 కోట్ల మధ్య ఉంటుందని అంచనా.

బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టులు, లీగ్ క్రికెట్ ఆదాయం, అలాగే హై-వాల్యూ బ్రాండ్ ఎండార్స్‌మెంట్లు స్మృతి మందాన సంపాదనకు ప్రధాన కారణాలు. బీసీసీఐ గ్రేడ్ 'ఏ' సెంట్రల్ కాంట్రాక్ట్ కింద స్మృతికి ఏటా రూ.50 లక్షలు దక్కుతున్నాయి. అదనంగా మ్యాచ్ ఫీజుల రూపంలో టెస్టులకు రూ.15 లక్షలు, వన్డేలకు రూ.6 లక్షలు, టీ20లకు రూ.3 లక్షలు సంపాదిస్తారు. బీసీసీఐ నుంచే స్మృతి ఎక్కువ ఆదాయం సంపాదిస్తున్నారు. మహిళల ప్రీమియర్ లీగ్‌లో కూడా స్మృతి అత్యధిక పారితోషికం అందుకునే ఆటగాళ్లలో ఒకరు. ప్రతి సీజన్‌కు సుమారు రూ.3.4 కోట్ల వరకు ఆదాయం లభిస్తోంది.

క్రీడారంగం మాత్రమే కాదు.. బ్రాండ్ ఎండార్స్‌మెంట్లలోనూ స్మృతి మందాన హవా కొనసాగుతోంది. స్పోర్ట్స్‌వేర్, బ్యాంకింగ్, లైఫ్‌స్టైల్, న్యూట్రిషన్ వంటి ప్రముఖ బ్రాండ్లకు ఆమె ప్రచారం చేస్తున్నారు. ఎండార్స్‌మెంట్ల ద్వారా ఏటా కోట్ల రూపాయల ఆదాయం వస్తోంది. స్మృతి విలాసవంతమైన కార్లను కలిగి ఉన్నారు. ఆమె ఇప్పుడు సౌకర్యవంతమైన జీవనశైలిని కొనసాగిస్తున్నారు. అంతటి విజయాలు, సంపాదన ఉన్నప్పటికీ.. ఆమె తన సహజ వ్యక్తిత్వంతో అభిమానుల మనసులు గెలుచుకుంటున్నారు .మహిళా క్రికెట్‌కు పెరుగుతున్న ప్రేక్షకాదరణ, డబ్ల్యూపీఎల్ విస్తరణ, స్మృతి వ్యక్తిగత బ్రాండ్ విలువను పరిగణనలోకి తీసుకుంటే.. 2026 తర్వాత కూడా ఆమె నెట్ వర్త్ మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## సీఎం చంద్రబాబుతో క్రికెట్ దిగ్గజం సచిన్ భేటీ..



స్పోర్ట్స్ న్యూస్, 10 ఫిబ్రవరి (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ మధ్య జరిగిన మర్యాదపూర్వక భేటీ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబును, ఢిల్లీ విమానాశ్రయంలో సచిన్ టెండూల్కర్ యాదృచ్ఛికంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురు కాసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. సీఎం చంద్రబాబును కలవడం పట్ల సచిన్ టెండూల్కర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంపై ఆయన ట్వీట్ చేస్తూ.. 'చంద్రబాబు నాయుడు గారిని కలవడం గొప్ప అనుభూతిని ఇచ్చింది. ఆయన ఎప్పుడూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాను' అని పేర్కొన్నారు. సచిన్‌తో దిగిన ఫోటోను సీఎం చంద్రబాబు కూడా తన ట్విట్టర్ ఖాతాలో పంచుకున్నారు. 'ఢిల్లీ విమానాశ్రయంలో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్‌ను కలవడం చాలా సంతోషంగా ఉంది' అని ఆయన రాసుకొచ్చారు. ఈ భేటీపై రాజకీయ, క్రీడా రంగాలకు చెందిన ఇద్దరు దిగ్గజాలు ఒకే ఫ్రేమ్‌లో కనిపించడంతో అభిమానులు, కార్యకర్తలు పండగ చేసుకుంటున్నారు.

క్రాంతి
బుధవారం 11 ఫిబ్రవరి 2026



# సినిమా న్యూస్



epaper.krtvnews.com

## సుకుమార్ డబుల్ హీరోయిన్ ప్లాన్



టాలీవుడ్‌లో 'రంగస్థలం' సృష్టించిన ప్రభంజనం గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆ సినిమాతో రామ్ చరణ్‌లోని అసలైన నటుడిని ప్రపంచానికి పరిచయం చేసిన సుకుమార్, ఇప్పుడు మరోసారి గ్లోబల్ స్టార్‌తో జతకట్టబోతున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే అధికారిక ప్రకటన రావడంతో మెగా అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. అయితే తాజాగా ఈ సినిమాలో హీరోయిన్ల ఎంపిక గురించి ఒక ఆసక్తికరమైన వార్త ఫిలిం నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రంలో ఇద్దరు కథానాయికలకు ప్రాధాన్యత ఉందని, ఆ పాత్రల కోసం మలయాళ ముద్దుగుమ్మ..

అనుపమ పరమేశ్వరన్, కన్నడ సెన్సేషన్ రుక్మిణి వసంత్ పేర్లను మేకర్స్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. గతంలో చరణ్ సినిమాల్లో నటించే అవకాశం అనుపమకు తృటిలో మిస్ అయ్యింది, కానీ సుకుమార్ మార్క్ గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో ఆమె నటనకు మంచి స్కోప్ ఉండటంతో ఈసారి ఆమె ఎంపిక దాదాపు ఖాయమని తెలుస్తోంది. తన కళ్ళతోనే పలికించే హావభావాలతో మెప్పించే అనుపమకు, ఈ సినిమా కెరీర్ లోనే అతిపెద్ద టర్నింగ్ పాయింట్ కానుంది. ఇక మరోవైపు కన్నడ చిత్రం 'సప్త సాగరదాచే ఎల్లో'తో తెలుగు కుర్రాళ్ల హృదయాలను కొల్లగొట్టిన రుక్మిణి వసంత్, ఇప్పుడు టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిపోయింది. ఇప్పటికే ఎన్టీఆర్ -- ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న 'డ్రాగన్' చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ భామ.. ఇప్పుడు రామ్ చరణ్ వంటి గ్లోబల్ స్టార్ సరసన నటించే లక్కీ ఛాన్స్ దక్కించుకోవడం విశేషం. ముందు నుండి కూడా సుకుమార్ తన సినిమాల్లో హీరోయిన్ల పాత్రలను చాలా బలంగా చూపిస్తాడు. ఇదే కనుక నిజం అయితే రుక్మిణి కెరీర్‌కి, అనుపమ కెరీర్‌కి మంచి టర్నింగ్ పాయింట్ అవుతుంది.

## హిట్ కోసం నితిన్ కొత్త స్ట్రాటజీ





టాలీవుడ్ యంగ్ హీరో నితిన్ కెరీర్‌లో మరో కీలక మలుపు తిరగబోతోందని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. 'భీష్మ' తర్వాత సరైన బ్లాక్‌బస్టర్ కోసం ఎదురుచూస్తున్న నితిన్, వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ ఆశించిన ఫలితాలు మాత్రం అందుకోవడం లేదు. గత ఐదేళ్లలో చేసిన ఏడు చిత్రాల్లో ఒక్కటీ కూడా బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. గతేడాది విడుదలైన 'రాబిన్ హుడ్', 'తమ్ముడు' సినిమాలపై భారీ అంచనాలు పెట్టుకున్న అభిమానులు కూడా నిరాశ చెందాల్సి వచ్చింది. దీంతో నితిన్ తదుపరి అడుగు ఎలా ఉండబోతుందనే ఆసక్తి పెరిగింది. ఈ నేపథ్యంలో నితిన్ బ్యాక్ టూ బ్యాక్ రెండు ప్రాజెక్టులకు కమిట్ కావడం హాట్ టాపిక్‌గా మారింది.

తాజాగా తన కెరీర్‌లో 36వ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. వర్సటైల్ డైరెక్టర్ వీఐ ఆనంద్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనుండగా, పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. ఈ సినిమా సైన్స్ ఫిక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనుందని సమాచారం. ఇప్పటివరకు చూడని కొత్త సినిమాటిక్ అనుభూతిని అందించేలా ఈ ప్రాజెక్ట్ ఉంటుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ఇక ఈ సినిమాలో నితిన్ పాత్రపై ఆసక్తికర వార్తలు వినిపిస్తున్నాయి. 'నితిన్ 36' అన్నదమ్ముల కథాంశంతో తెరకెక్కుతుందనీ, ఇందులో ఆయన ద్విపాత్రాభినయం చేయనున్నారనే టాక్ ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతోంది. నితిన్ గతంలో కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన 'అల్లరి బుల్లోడు' చిత్రంలో డబుల్ రోల్ చేశారు. ఆ సినిమా ఆశించిన విజయాన్ని అందుకోకపోయినా, దాదాపు రెండు దశాబ్దాల తర్వాత మరోసారి డ్యూయల్ రోల్‌లో కనిపించబోతున్నారనే వార్త అభిమానుల్లో ఆసక్తి రేపుతోంది.

ఇదిలా ఉంటే వీఐ ఆనంద్ సినిమా షూటింగ్ ప్రారంభం కాకముందే నితిన్ మరో దర్శకుడికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో 'ఆయ్' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన అంజి కె. మణిపుత్ర తన తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇటీవల ఆయన నితిన్‌కు ఓ కథ వినిపించగా, హీరోకు నచ్చడంతో ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్‌ను నితిన్ తన స్వంత బ్యానర్ 'శ్రేష్ఠ మూవీస్' పై నిర్మించే ఆలోచనలో ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చ నడుస్తున్న విషయం ఏంటంటే ముందుగా ఏ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్తుంది? వీఐ ఆనంద్ సైన్స్ ఫిక్షన్ సినిమానా, లేక అంజి మణిపుత్ర కథానా? ఏది ముందుకు వచ్చినా నితిన్‌కు ఈ రెండు సినిమాలు కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ అవుతాయనే ఆశాభావం అభిమానుల్లో వ్యక్తమవుతోంది.


## డాన్ గా బాలయ్య

### సోలో రిలీజ్ కోసం ప్లానింగ్



నటసింహం నందమూరి బాలకృష్ణ మరియు మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్ మరోసారి మాస్ ట్రీట్ ఇవ్వడానికి సిద్ధమైంది. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'వీరసింహారెడ్డి' బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించడంతో, ఇప్పుడు రాబోతున్న కొత్త చిత్రంపై నందమూరి అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, ఈ ప్రాజెక్ట్ కోసం దర్శకుడు గోపీచంద్ మలినేని తొలుత ఒక భారీ చారిత్రక కథను సిద్ధం చేసుకున్నాడు. కానీ, ఆ కథకు అయ్యే భారీ బడ్జెట్ పరిమితులను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుతానికి దాన్ని పక్కన పెట్టి ఒక పక్కా కమర్షియల్ యాక్షన్ ఎంటర్టైనర్‌ను పట్టాలెక్కిస్తున్నారు. ఇప్పటికే పవర్ ఫుల్ స్క్రిప్ట్ లాక్ చేశారు. లేటెస్ట్‌గా ఈ సినిమా ముంబయి నేపథ్యంలో తెరకెక్కనుందని తెలుస్తోంది. బాలయ్యను చాలా స్టైలిష్‌గా, మునుపెన్నడూ చూడని మాస్ యాక్షన్ అవతార్‌లో గోపీచంద్ చూపించబోతున్నారట. అయితే.. ఈ సినిమాలో బాలయ్య డ్యూయెల్ రోల్ చేయడం లేదట. సింగిల్ రోల్ అయినప్పటికీ, ఆ పాత్రలో ఉండే ఇంటెన్సిటీ మరియు డైలాగ్ పవర్ అభిమానులకు పూనకాలు తెప్పించేలా ఉంటుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అన్ని హంగులు పూర్తి చేసుకుని, మార్చి మొదటి వారం నుండి రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభించనున్నారు. అత్యున్నత సాంకేతిక విలువలతో రూపొందనున్న సినిమాని త్వరితగతిన పూర్తి చేసి డిసెంబర్ లో రిలీజ్ చెయ్యాలి అనే ఆలోచన కూడా ఉంది. అలాగైతే సోలో రిలీజ్ దొరుకుతుంది.

## నాని బర్త్ డేకు బిగ్ సర్‌ప్రైజ్




నేచురల్ స్టార్ నాని ప్రతిష్టాత్మక చిత్రం 'ది ప్యారడైజ్' ప్రస్తుతం హైదరాబాద్‌లో శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, SLV సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా, షూటింగ్ ఫ్లోర్ నుంచి తాజా అప్‌డేట్‌తో భారీ హైప్‌ను సృష్టిస్తోంది. వందలాది మంది డ్యాన్సర్స్ కూడిన భారీ సెట్‌లో నాని బ్లాస్టింగ్ ఇంట్రో సాంగ్ ఆయా షేర్ షూటింగ్‌ని టీం ప్రారంభించింది. రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ గ్రిట్, హై-అడ్రినలిన్ వైబ్‌లతో నిండిన ఎలక్ట్రిఫైయింగ్ మాస్ బ్యాంగర్ అందించారు.

రా ఎనర్జీతో నాని డ్యాన్స్ స్టైల్‌కు ఇది పర్ఫెక్ట్ సాంగ్. విజయ్ 'జన నాయగన్' కు పని చేసిన కొరియోగ్రాఫర్ సుధన్ మాస్టర్, షార్ప్ మూవ్స్, పవర్‌ఫుల్ ఫార్మేషన్స్‌తో ఈ పాటను గూస్‌బంప్స్ కలిగించే విజువల్ స్పెక్టకిల్‌గా మలుస్తున్నారు. నాని ట్రేడ్‌మార్క్ మాడ్‌నెస్, ఎనర్జిటిక్ డ్యాన్స్ మూవ్స్‌తో ఈ పాట అద్భుతంగా ఉంటుంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల నిర్మాణంలోని ప్రతి అంశంలోనూ ప్రతిష్టాత్మకంగా ది ప్యారడైజ్‌ను రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో మోహన్ బాబు, బాలీవుడ్ నటుడు రాఘవ్ జుయల్, సంపూర్ణేష్ బాబు ప్రముఖ పాత్రలు పోషిస్తున్నారు.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com